19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 29 నవంబరు 2025 పేజీలు 8

# ప్రజారోగ్యానికి కట్టుబడి ఉన్న కూటమి

- సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు రూ.700 కోట్లు అందజేత
- అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్నదాత సుఖీభవ నిధులు
- రైతుల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





అద్దంకి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు సుమారు రూ.700 కోట్లకు పైగా ఆర్థిక సాయం చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం పి.గుడిపాడులో నిర్వహించిన రైతు సేవలో మన ప్రభుత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. నేటికి అద్దంకి నియోజకవర్గంలోని 1,897 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.17.69 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా రూ. 20 వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో ఈ మొత్తాన్ని విడతల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని

మిగతా 8లో



## కష్టకాలంలో ప్రజలకు అండగా ఉంటాం

### రూ.7 కోట్లతో కె.పల్లెపాలెంలో అభివృద్ధి పనులు
### మొంథా తుపాను బాధితులకు నిత్యావసరాలు
### పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మొంథా తుపాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కె.పల్లె పాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ప్రభుప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ మండలంలో 568 మంది లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఒక కేజీ నూనె ఒక కేజీ కందిపప్పు ఒక కేజీ బంగాళదుంప ఒక కేజీ ఉల్లిపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. కోటి 60 లక్షలతో టూరిజం రోడ్డు పనులు చేపడతామన్నారు. మోటమర్రి నుంచి గుండుమాల వరకు రెండు కోట్లతో రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. 400 కోట్ల రూపాయలతో మార్చి 2026న హార్బర్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కోటి 40 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓట్ల మెజార్టీని బట్టి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టంగా తెలిపారు ఈ కార్యక్రమంలో

మిగతా 6లో



- నేరుగా సమస్యల పరిష్కారం దిశగా చర్చలు.. చర్చలు
- వినూత్న ఆలోచనలతో ప్రజల్లోకి వెళ్లడంపై విశేష స్పందన
- రెండో వార్డులో ప్రతి సమస్యను శ్రద్ధగా వింటున్న డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# ‘ఛాయ్ 3.0’తో ప్రజల్లోకి ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ధ్యేయంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. ప్రజల్లోకి నేరుగా వెళ్లి, వారికి అత్యంత చేరువగా ఉండేలా ప్రత్యేకంగా ‘ఛాయ్’ కార్యక్రమానికి ఇప్పటికే విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం 2వ వార్డు పరిధిలోని శివనగర్ కాలనీలో



పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర స్థానికులతో కలిసి కూర్చొని చాయ్ తాగుతూ సమస్యలు, అవసరాలు, అందుబాటులో లేని సదుపాయాలు, తక్షణమే దృష్టి పెట్టాల్సిన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నేరుగా చర్చించారు. స్థానికులు తమ సమస్యలను ఎలాంటి సంకోచం లేకుండా ఎమ్మెల్యేకు వివరించగా, ఆయను ఒక్కో సమస్యను శ్రద్ధగా విని నోట్ చేసుకున్నారు. వార్డులో పర్యటిస్తూ

మిగతా 8లో

## మార్కాపురం జిల్లా ఆమోదంపై సీఎంకు ఎంపి మాగుంట కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్కాపురం ప్రత్యేక జిల్లా ఆమోదంపై సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలను ప్రకటన ద్వారా తెలియజేశారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలతో ప్రకాశం జిల్లా ఏర్పడిందని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యవసాయ కూలీ పనులపై జీవిస్తున్నారని, అన్ని రంగాల్లో ఇంకా వెనుకబడి ఉంది. ఒంగోలు జిల్లా కేంద్రం ఈ ప్రాంతాలకు ఎక్కువ దూరమై ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుచున్నారని, ఈ జిల్లా ఏర్పాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికని, కనుక ఈ ప్రాంత అభివృద్ధికి మార్కాపురం నూతన జిల్లా ఆవశ్యకతను 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నేను కోరడం జరిగింది. దానిపై ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కలెక్టర్‌ని నిర్దిష్ట సిఫార్సులు ప్రభుత్వానికి పంపమని కోరారు. మార్కాపురం సబ్ కలెక్టర్‌ని కలసి నూతన జిల్లా ఆవశ్యకతకు సంబందించిన అన్ని విషయాలు తెలపాల్సిందిగా ఆ ప్రాంత నాయకులు, ప్రజలు, అన్ని రంగాల వారిని నేను కోరారు. ఈ ప్రాంత వెనుకబాటు తనాన్ని ప్రజల చిరకాల వాంచను గుర్తించి, గత ఎన్నికల ప్రచారంలో మార్కాపురం కేంద్రంగా జిల్లాను తప్పక ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకొని, మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లాను ప్రకటించినందుకు నిన్న ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ముందుగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



8 లో...

## పశ్చిమ ప్రకాశం ఇక సస్యశ్యామలం

### మార్కాపురం జిల్లాగా ప్రకటించడంపై సీఎం చిత్రపటానికి కార్యకర్తల పాలాభిషేకం
### రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు
### ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుతున్న కూటమి: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## బండి ఎడ్ల పోటీలను ప్రారంభించిన శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరుంబాక గ్రామపంచాయతీలో భవానీపురం ఎదురు జయలక్ష్మి ప్లాట్స్ నందు శ్రీ పోలేరమ్మ, నెల్లిమ్మ,అంకమ్మ తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర స్థాయి నాటుబండి పూటి ఎడ్ల పోటీల ఈరోజు శుక్రవారం నుండి మూడు రోజులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషాడపు కుమారస్వామి, నాగుల పున్నారావు, మత్తి శీను, సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య,పులి కొండలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానానికి రిఫ్రిజిరేటర్ బహుకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి హైదరాబాద్ కు చెందిన మండపాటి పవన్ కుమార్, అలేఖ్య దంపతులు రిఫ్రిజిరేటర్ బహుకరణ చేశారు. స్వామివారి గర్భగుడిలో పూలు, దండలు ,పాలు ,పెరుగు, భద్రపరిచేందుకు అవసరమైన 34 వేల రూపాయల గల రిఫ్రిజిరేటర్ ను పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు అందజేసారు. పాలకమండలి సభ్యులు బత్తుల చంద్రశేఖర్, ఏల్చూరి వెంకట నారాయణమ్మ గోపికృష్ణ. ఆకుల కోటేశ్వరమ్మ కోటేశ్వరరావు ప్రధాన అర్చకులు , కోట లక్ష్మీనారాయణ, ఆచార్యులు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఆటల పోటీలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా విద్యాశాఖ అధికారి మరియు అడిషనల్ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్, సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభాచంద్, జి .శేషు గోపాలం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రత్యేక అవసరాల కలిగిన (వికలాంగులు) చిన్నారులకు నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చిన్నారులను ప్రోత్సహించి ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్, 100 మీటర్లు, 200 మీటర్లు 400 మీటర్లు 1500 మీటర్లు లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్ డిస్కస్ త్రో, జావలిన్ త్రో, క్లబ్ త్రో, పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన చిన్నారులు మరియు ప్రథమ, ద్వితయ స్థానం సాధించిన విద్యార్థులను సెలెక్ట్ చేసి ఈనెల 29వ తేదీ బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో జరగబోయే జిల్లాస్థాయి ఈవెంట్స్ కు తీసుకువెళ్లి ఆ పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమ ంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, విద్యా ఉపాధ్యా యులు వి. విజయ్ కుమార్, ఎం .కల్పన, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్) ఉమా మహేష్, మరిన్ని వివరాలు కొరకు 9100996460, 9553171788 కి సంప్రదించాలన్నారు.

## జ్యోతిరావు పూలె వర్ధంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కోశాధికారి పట్నం నరసింహం, సీనియర్ నాయకులు శివకాశయ్య, బొప్పరాజు సుబ్బారావు, నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, శాలివాహన సంఘ నాయకులు కొర్రపాటి ఓబులేసు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చింతలపూడి తిరుపాలు, చిన ఇర్లపాడు పంచాయితీ టిడిపి అధ్యక్షులు రాయుడు, వాల్మీకి సంఘ సీనియర్ నాయకులు కొబ్బరి బోండాలు సుబ్బారావు, రాచర్ల వెంకటనారాయణ, సిగ కృష్ణ రావు కల్లగుంట ప్రసాదు, మాధవ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచాలి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల

జాతీయ స్థాయిలో జరగనున్న క్రీడల్లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరచాలని జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ విద్యార్థులకు సూచించారు. 2025 నవంబర్ నెలలో శ్రీకాకుళం, కోనసీమ జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన బాపట్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు.ఎస్పీ మెడల్స్‌తో సత్కరించి అభినందించారు. 9వ తరగతి చదువుతున్న జి. బాల సాయి మణిదీప్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అథ్లెటిక్స్‌లో 400 మీటర్ల పరుగుపందెంలో



అండర్%-%14 కేటగిరీలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. కోనసీమలో జరిగిన ఫెన్సింగ్ క్రీడలో అండర్-17 కేటగిరీలో 10వ తరగతి చదువుతున్న ఎస్. కిరణేశ్వర రెడ్డి గోల్డ్ మెడల్ సాధించాడు. 9వ తరగతి చదువుతున్న వి. ప్రణతి లక్ష్మి సాయి శ్రీ అండర్-17 కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించింది. వీరు 2024 నవంబరులో నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి 68వ ఎస్‌జిఎఫ్‌ఐ పోటీలలో కూడా బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు డిసెంబర్ నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న 69వ జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడా పోటీలకు అర్హత సాధించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే అనునిత్యం అంకితభావంతో సాధన చేస్తేనే విజయాలు సాధించగలమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ విద్యార్థులకు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మెడల్స్ సాధించిన లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. రమేష్, పి.ఇ.టి ఆర్. గోపీచంద్, ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మార్వో ఆఫీస్ లో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు శుక్రవారం పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని బూతుల వారీగా



ఆయా రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్ల పేర్లను ఇవ్వాలని తెలియజేశారు. అలాగే కొత్త ఓటర్ల చేరిక లో జాప్యం చేయరాదని కొత్త ఓటర్ల చేరికలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని కొత్త ఓటర్లు నమోదు చేయాలని తెలియజేశారు. ఇప్పటివరకు చీరాల నియోజకవర్గంలో చీరాల మండలంలో 82 పోలింగ్ బూత్ లకు గాను పురుష, మహిళా ఓటర్లు కలిపి 70, 736, అలాగే వేటపాలెం మండలం 69 పోలింగ్ బూత్లకుగాను పురుష మహిళ ఓటర్లు కలిపి 63065, చీరాల మున్సిపాలిటీ 67 పోలింగ్ బూత్లకు గాను 69534 ఓటర్లు ఉన్నారని నియోజకవర్గ మొత్తంలో ఇప్పటివరకు 20335 ఓటర్లు నమోదయి ఉన్నారని తెలియజేశారు. ఇంకా ఏదైనా సమస్యలుంటే తెలియజేయాలని ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మార్వో గోపీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, కడలి లక్ష్మణ్, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, భారతీయ జనతా పార్టీ నుండి పింజల భరణి రావు, సిపిఎం పార్టీ నుండి లింగం జయ రావు, కాంగ్రెస్ పార్టీ నుండి షేక్ అలీమ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి నాయకుడు లోకం మోషె

నగరం, మేజర్‌న్యూస్: సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు లోకం మోషె (67) శుక్రవారం తెల్లవారు ఝామున మరణించారు. మండల కేంద్రమైన నగరం గ్రామానికి చెందిన మోషె గత కొంత



కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సేవల నిమిత్తం తెనాలిలో నివాసముంటున్నారు. ఈయన గతంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, మాజీ జడ్.పి.టి.సి. సభ్యులుగా పనిచేశారు. రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 2009, 2014 సంవత్సరాల్లో తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీటు ఆశించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. తెలుగు దేశం పార్టీలోని ఎందరో సీనియర్ నాయకులతో మంచి పరిచ యాలున్నాయి. ఈయన అకాల మర ణం పార్టీ వర్గాలకు తీరని లోటుగా మిగిలిందని పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు. పలు పార్టీల నాయకులు, అభిమానులు మోషె మృత దేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఉచిత మెగా పశు వైద్య శిబిరం

బాపట్ల మేజర్ న్యూస్+ బాపట్ల మండలంలోని పూండ్ల గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ, సత్య సాయి సేవ సంస్థల గ్రామ సేవల విభాగము సంయుక్తంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, బాపట్ల, విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించినారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మేలు జాతి పశువులను పెంచుకోవడంతో పాటుగా పోషక విలువలు ఉన్న దానా అందించాలని సూచిం చారు. పాడి రైతులందరూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి సకాలంలో వైద్యం చేయించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 70 పశువులకు గర్భకోశ వైద్య చికిత్సలు, 180 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు చేశారు. 200 గొర్రెలకు, 120 దూడలకు



నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పున్నయ్య శాస్త్రి ఈ శిబిరానికి ఉచితంగా మందులను అందించారు. ఈ శిబిరంలో భాగంగా జామ మొక్కలను మంతెన నాగరాజు , బుద్దం పాడి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ ఎం. రేచల్ దివ్య, డాక్టర్ కిరణ్, డాక్టర్ అన్సారి, శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు బాపట్ల, కర్లపాలెం, గ్రామ సేవల విభాగం బాపట్ల జిల్లా ఇన్చార్జి పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామ పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా 48 మంది లబ్ధిదారులకు రూ. 35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య, అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఎంపిడివో కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం చీరాల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. ప్రజల వద్ద నుండి స్వయంగా సమస్యల వినతుల అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. మొత్తం 261 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం,ఇంటి స్థలాల కోసం 220 అర్జీలు నూతన పింఛన్లు కోసం 29 అర్జీలు వచ్చాయని 12 ఇతర సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకట సురేష్ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , ఏఎం సి చైర్మన్ కౌతవరపు జనార్దన్, మళ్ళీ రామకృష్ణ టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు గుంటూరు మాధవరావు కౌన్సిలర్లు అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగోలి కాంపిటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ శ్రీనివాస చారి కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ లెక్చరర్ జయ సింహా, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
29 నవంబర్ 2025



# చీమకుర్తి తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎపియన్ జిజిఓ అసోసియేషన్ చీమకుర్తి తాలూకా యూనిట్ ఎన్నికల నామినషన్ల ప్రక్రియ శుక్రవారంన చీమకుర్తి యన్ యస్ పి కార్యాలయ ప్రాంగణంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, యర్రగొండ పాలెం తాలూకా అధ్యక్షులు సిహెచ్.రవికుమార్ ప్రకటించారు. ఈఎన్నికలలో చీమకుర్తి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గసభ్యులు అధ్యక్షులు కె.బాలకోటయ్య, సహాధ్యక్షులు జి.వెంకటరావు, ఉపాధ్యక్షులు ఏ రాఘవులు, ఇ.రాము, చీమకుర్తి యం రజనీ దేవి, యం పిహెచ్‌ఏ(మహిళ), పి హెచ్ సి, బండ్లమూడి కార్యదర్శి షేక్ మస్తాన్‌వలీ, సూపరింటెండెంట్, యన్‌యస్‌పి డివిజన్, చీమకుర్తి సంయుక్త కార్యదర్శులు (3 పోస్టులు) బి అనురాధ, జూనియర్ అసిస్టెంట్,యన్‌యస్‌పి డివిజన్, చీమకుర్తి, కె.సీతమ్మ, యంపిహెచ్ యస్ (మహిళ), పిహెచ్ సి,మద్దిపాడు, ఐ ఆంజనేయులు, వి యఫ్ ఏ(ఫిషరీస్) మల్లవరం సచివాలయం, సంయుక్త కార్యదర్శి ( మహిళ).. కె విజయమ్మ, యంపి హెచ్ ఎ(మహిళ), గొనుగుంట్ల సచివాలయం, చీమకుర్తి కోశాధికారి బి కృష్ణ, యం పి హెచ్ యస్ (మగ) పిహెచ్‌సి, సంతనూతలపాడు వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కామ్రేడ్ సి హెచ్ రవి కుమార్ ప్రకటించారు. ఎన్నికలకు సహాయఎన్నికల అధికారిగా యర్రగొండపాలెం తాలూకా యూనిట్ కార్యదర్శి యన్ హృదయ రంజన్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ తోట శ్రీనివాసు వ్యవహరించారు. జిల్లా సహాధ్యక్షులు యం వేంకటేశ్వర రావు జిల్లా ఉపాధ్యక్షులు బికృష్ణ కిషోర్, ఒంగోలు పట్టణ కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, దర్శి తాలూకా యూనిట్ కార్యదర్శి బిజెయస్ హెరాల్డ్, అద్దంకి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి కిరణ్‌కుమార్, చీరాల తాలూకాయూనిట్ అధ్యక్షులు సి హెచ్ శేషబాబు చీమకుర్తి తాలూకా యూనిట్ మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కె యస్ రవి శంకర్ పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆటల్లో రాణిస్తున్న బాలాజీ విద్యార్థులు



సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సంతమాగులూరులో సుమారు 30 సంవత్సరాలుగా తక్కువ ఖర్చుతో పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్న " బాలాజీ హై స్కూల్ విద్యార్థులు " విద్యతోపాటు ఆట పోటీలలో తమ ప్రతిభను కనపరుస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో రాణించేందుకు సంస్థ చైర్మన్ కొండారెడ్డి లక్ష్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఆర్థిక లాభాపేక్షతో పని లేకుండా విద్యార్థుల లో మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు ఇప్పటికే మండలంలో పాఠశాల విద్యలో ప్రత్యేకత సాధించిన బాలాజీ హై స్కూల్ విద్యార్థులు గత నెల అక్టోబర్ నెలలో గుంటూరులోని విఆర్ స్టేడియంలో జరిగిన అండర్ 14 డిస్టిక్ లెవెల్ ఫెన్సింగ్ గేములలో విద్యార్థులు పథకాలు సాధించగా ప్రస్తుతం నంద్యాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎనిమిదవ అండర్ 11 మరియు 14 విభాగాలలో 27 30 33 కేజీలలో షేక్ ఖాసిం టి విజయాలుపథకాలు సాధించినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు ముఖ్యంగా క్రీడలలో రాణించేందుకు అంతర్జాతీయ స్థాయిలోలింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం పొందిన వెల్లల చెరువు గ్రామానికి చెందిన గంటెన్నపటి అఖిల్ ను కోచ్ గా నియమించి విద్యార్థులలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీస్తున్నారు లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామాంజనేయులు డైరెక్టర్ కరిముల్లు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయటమే ప్రభుత్వ ధ్యేయం



టంగుటూరు మేజర్‌న్యూస్: రైతులు రాజులు చేయటమే ప్రభుత్వ ధ్యేయమని ఒంగోలు సబ్ డివిజన్‌సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతులు రాజుగా చేయటమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అలాగే ఐదు సూత్రాలు గురించి రైతులకు వివరించారు. రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ పథకాలు సమర్థ వంతంగా వినియోగించుకొని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ రైతులు సాగులో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు కాషాయాలను వినియోగించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రైతులు సూచనలు, సలహాలు ఇచ్చిన ఎడల దాని ఆధారంగా గ్రామాల వారిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వనాధికారి వెంకటేశ్వర్లు, గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బంది అజయ్, అమల, సచివాలయం టీం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ రంగస్థలం నటుడు షేక్ నాసర్‌వలి మృతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రముఖ రంగస్థలం కళాకారుడు రంగస్థల నాటక రంగంలో పేరుగాంచిన నటుడు షేక్ నాసరు వలి గుండెపోటుతో మృతి చెందాడు. నాసరు వలి హరిచంద్ర చింతామణి బాలనాగమ్మ కురుక్షేత్రం గయోపాఖ్యానం వంటి పౌరాణిక జానపద నాటకాలను ప్రదర్శించి ప్రజా మందిని ప్రజా మన్ననపొంది కళాకారుల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసు కున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రదర్శన చేసి ప్రశంసలు అందుకున్న వ్యక్తి నాసర్వలి సినీ కళాకారులు, గుంటూరు జిల్లా కళాకారులచే సన్మానింపబడిన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు లేకున్నా చిన్ననాటి నుండి రంగస్థలం పద్య నాటకాలలో మక్కువ కలిగి చిన్న చిన్న గ్రామాల్లో ప్రదర్శనలు చేసి ఆ తరువాత టిక్కెట్టు నాటకాల్లో ప్రదర్శనలు చేశారు నాసర్వలి త్రిపురాంతకంలో జన్మించి అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి తిరుగుతూ గర్వం లేకుండా ఉండటం చేత త్రిపురాంతకంలో రంగస్థలం నాటకం ప్రదర్శన చేస్తే నాసర్వలి తప్పనిసరిగా హరిచంద్ర పాత్ర పోషించడం కానీ ఆ పాత్రలోని పద్యాలుపాడి ప్రజల మెప్పు పొంది శభాష్ అనిపించుకున్నారు.

## భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాలి



బల్లికురవ, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని బల్లి కురవ క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు అన్నారు. శుక్ర వారం స్థానిక ఉన్నత పాఠశాలలో మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందరావు మాట్లాడుతూ అందరికీ అమ్మ లాంటి పర్యావరణాన్ని పచ్చదనంతో నింపటం అంటే ప్రకృతిని పరిరక్షించుకోవట మేనన్నారు. ప్రభుత్వం అధికారులు ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టటం భావితరాలకు బంగారు బాట వేయట మేనన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, పాఠశాల ఉపాధ్యాయుడు అచ్యుత మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రస్తుత మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి మారుతున్న ఆహారపు అలవాట్లను బట్టి, పంటలను, సాగు పద్ధతులను మార్చుకోవాలని, ప్రకృతిలో వచ్చే మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్దఎత్తున అన్ని గ్రామాల్లో అవలంబించాలని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. దోసకాయలపాడు, బెల్లం కొండవారి పాలెం గ్రామాల్లో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా పంటల మార్పిడి పాటించాలని, జొన్నలు సజ్జలు, రాగులు, కొర్రలు, వరిగలు, ఊదలు, అరికెలు వంటి వాటికి మళ్ళీ డిమండ్ వచ్చిందని, చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి అని ఏఓ తెలిపారు.



## మార్కాపురం జిల్లాగా ప్రకటించడంపై టిడిపి శ్రేణుల సంబరాలు

పొదిలి, మేజర్‌న్యూస్: వెనుకపడ్డ ప్రాంతమైన మార్కాపురంలో జిల్లాగా ప్రకటించడం పట్ల శుక్రవారం పట్టణంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తొలుత స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాగా గుర్తించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే కందులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## బిక్షదాతలకు స్వాముల అభినందనలు



సీఎస్ పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప,శివ,ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి శ్రీమతి రుక్మిణమ్మ దంపతులు కుమారులు దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి బిక్షవసతి కల్పించారు. ఈసందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతల కుటుంబ సభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు మాలధారణ స్వాములు బిక్షదాతలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో భిక్షదాతల కుటుంబసభ్యులు,మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అణగారిన కులాల ఐక్యవేదిక మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో... చీమకుర్తి పట్టణంలో జేఏసీ అధ్యక్షులు బండ్ల కొండలరావు అధ్యక్షతన..బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రధాత,అణగారిన జాతుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జేఏసీ నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జేఏసీ గౌరవసలహాదారులు మద్రి లక్ష్మి నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ నాయకులు బత్తుల మల్లికార్జునరావు, జెఏసి మాజీ అధ్యక్షులు కోటా రాములు, వేమా బాల కోటేశ్వరరావు, బీసీ నాయకులు కడవ రామకృష్ణ, గోపరపు చంద్రం, జేఏసీ ఉపాధ్యక్షులు దగ్గు సిద్దయ్య, ట్రెజరర్ పాలపర్తి శ్రీకాంత్,కార్యదర్శి అత్యల దావీదు, కట్టా శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డిపల్లిలో కంది పంటపై పొలంబడి




తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో కంది పంటపై మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్నదేవి, పొలంబడి కార్యక్రమం నిర్వహిం చారు. ప్రస్తుతం కందిపంటలో మొగ్గ దశ, పూతదశలోకి ప్రవేశిస్తున్నందున రైతులు తప్పనిసరిగా పురుగుగుడ్డునుని వారించుకోవడానికి వేపనూనె పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా తయారుచేయబడిన వేప కషాయాన్ని రైతులకు అందించారు. పొలంబడి కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్రగౌడ్, గ్రామ వ్యవసాయ సహాయకులు అరవింద్, వెంకటేశ్వర్ రెడ్డి, చెన్నారెడ్డిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం: ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు తెలియజేశారు.శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ పుర వేదిక వద్ద వేమూరు పి ఎ సి ఎస్ అధ్యక్షుడు ఉసా రాజేష్ ఆధ్వర్యంలో సిసి రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.గత ప్రభుత్వ పాలనలో సహకార సంఘాలను నిర్వీర్యం చేశారని నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. దానిపై 51 నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు సేవలను అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు.వేమూరు పిఏసిఎస్ నియోజకవర్గంలోనే పెద్ద సహకార సంఘం అని,ఆ సొసైటీ అధ్యక్షుడు ఉషా రాజేష్ దీని ద్వారా రైతులకు సేవలను మెరుగుపరచాలని గుర్తు చేశారు.ఈ సందర్భంగా రైతులకు రూ 3.03 కోట్ల రుణాలను చెక్కుల రూపంలో అందించారు,కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు,వేమూరు జి డి సి సి బ్యాంక్ మేనేజర్ ప్రశాంతి,సొసైటీ డైరెక్టర్లు గంటా శ్రీనివాసరావు,గవిని లక్ష్మీ దుర్గ,కార్యదర్శి భూపతి శామ్యూల్,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటిని కలిసిన సాహితీ కౌముది అధ్యక్ష, గౌరవాధ్యక్షులు

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిశపాడు మండలం పిచికల గుడిపాడు గ్రామంలో బీ.టీ. రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను సాహితీ కౌముది అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కోశాధికారి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేసి, అద్దంకిని కొత్త రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేసిన చారిత్రక నిర్ణయంతో అద్దంకి అభ్యున్నతి దిశగా ప్రజావాంఛలు నెరవేర్చిన మంత్రి నాయకత్వానికి వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కుందేరు పారుదల సమస్య పరిష్కారించలని ఎమ్మెల్యేకు వినతి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం లోని కుందేరు, ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ వద్ద ఇటీవల జరిగిన కటింగ్ కారణంగా తోటవారిపాలెం, ఈపూరుపాలెం గ్రామాలు వరద ముప్పుకు గురవుతున్నాయని స్ట్రెయిట్‌కట్ నుంచి వచ్చే వరదనీరు నేరుగా కుందేరు వైపుకు చేరడంతో అవ్వారు సుబ్బారావు మహాలక్ష్మీ కాలనీల్లో ఇళ్లలోకే నీరు చేరి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుందేరు, డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీ నాయకులు గుమ్మడి ఏసురత్నం ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య దృష్టికి తెచ్చారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బారు కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్యేకు కుందేరు, పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, కుందేరు పూడికలు తీయకపోవడం వల్ల నెలల తరబడి మురుగునీరు నిలిచిపోవడంతో వ్యాధులు, దుర్వాసనలు ఉద్ధృతమవుతున్నాయన్నారు.ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చీరాల మున్సిపాలిటీ, గ్రామపంచాయితీలు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కుందేరు పారుదలకు నూతన డ్రైనేజీ నిర్మాణం అత్యవసరమని వారు పేర్కొన్నారు.దండుబాట కాలువ ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ %చీం167గా% ప్రక్కగా కుందేరులోకి నూతన డ్రైన్ నిర్మాణం చేయాలని,కారణచేడు రోడ్డు, గేట్ సెంటర్ వాడరేవు రోడ్డు ప్రక్కగా కుందేరులోకి డ్రైన్ అనుసంధానం చేయాలని,ఫైర్ స్టేషన్ వద్ద రైల్వే గేట్ ఏర్పాటు చేయాలి అన్నారు.అదే విధంగా స్వర్ణ లడ్డు రైల్వే గేట్ రామ్ మందిరం,గంజి పాలెం, భాష్యం స్కూల్ మురుగునీరుపారుదలకు నూతన డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు.కొందరు ఆక్రమణలను అక్రమ కట్టడాలను డంపింగ్ తొలగించి శాశ్వతంగా కుందేలు డ్రైన్ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.అర్జీ ను అందించిన వారిలో బి. లక్ష్మీనరసయ్య, ఎస్ చిరంజీవి, ముసలయ్య, ఎల్ జయరాజ్, వై శ్రీనివాసులు, దుద్దు వందనం తదితరులు పాల్గొన్నారు.



## రహదారుల మరమ్మతులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో ఘోరంగా దెబ్బతిన్న చీరాల సముద్రతీరప్రాంతాల రహదారులు, బ్రిడ్జి ల మరమ్మతులకు వాడరేవు తీరం వద్ద రహదారి పనులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కొబ్బరి కాయ కొట్టి భూమి పుజ చేశారు.మత్స్య కారులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తొమ్మిది కిలోమీటర్లు మేర వాడరేవు,రామాపురం, కటారివారి పాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం తీరా ప్రాంతాల్లో 40 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తాత్కాలికంగా చేపట్టిన రహదారులు, బ్రిడ్జిల మరమ్మతులకు భూమి పూజలు చేశారు.తీరా ప్రాంతాల నాలుగు రోడ్ల రహదారులు,బ్రిడ్జిలు, పలు అభివృద్ధి పనులు కోసం ఏనిమిది కోట్ల రూపాయలు అంచనా నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని అన్నారు.చీరాల తీర ప్రాంత బీచ్ లను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు.

# రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తున్నారు. పురుగు మందుల వాడకం తగ్గించి నష్టాలను నివారించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం తో పాటు బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు రాబోయే రోజుల్లో రైతులను లాభసాటిగా తీసుకెళ్ళేందుకు మన ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు 20 వేల రూపాయలు సహాయం అందించడం జరిగిందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని గ్రామాల్లో సమన్వయంతో పనిచేసే ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందే విధంగా కే ఎస్ ఎస్ సభ్యులు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య క్లస్టర్ ఇంచార్జ్ మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి, మహిళ నాయకులు, అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకును పునఃప్రారంభించిన జనరల్ మేనేజర్



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని కెనరబ్యాంకు ను ఇటీవల అత్యాధునిక సాంకేతికతో ఆధునీకరించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేలా పునఃనిర్మాణం చేసిన కెనరబ్యాంకును జనరల్ మేనేజర్(తిరుపతి) పాండురంగ మితంతయా ప్రారంభించారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంకు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి.సంజయ్ కుమార్, మేనేజర్ జె.సతీష్, బ్యాంకు అధికారులు జనరల్ మేనేజరుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం బ్యాంకును సిబ్బంది, ఖాతాదారుల హర్షధ్వానాల మధ్య జనరల్ మేనేజర్ ప్రారంభించారు.అనంతరం ఖాతాదారులతో సమావేశం నిర్వహించిన బ్యాంకు ఉన్నతాధికారులు కెనరబ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి అదే విధంగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి నిరంతరం కృషిచేస్తున్నట్లు బ్యాంకు సేవలను ఖాతాదారులు ఉపయోగించుకుని కెనరబ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయా, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి.రాఘవేంద్ర, డివిజనల్ మేనేజర్ వై.శ్రీనివాసులు, కె.లీలాప్రతాప్, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి.సంజయ్ కుమార్, మేనేజర్ జె.సతీష్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఆఫీసులో నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలోప్రజా దర్బార్ గురువారం ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు.చుట్టుపక్కల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ చుట్టుపక్కల నుండి ప్రతి శుక్రవారం సుమారుగా 70 మంది అర్జీదారులు, సమస్యలపై నా వద్దకు రావడం జరుగుతుందని, వారి సమస్యను తెలిపిన వెంటనే,ఇక్కడ అందుబాటులో ఉన్న అధికారులు చే వారి సమస్యలను వెంటనే పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని ఎక్కువగా రెవిన్యూ డిపార్ట్మెంట్ సమస్యలపై రావడం జరుగుతున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## జీడిపప్పు పరిశ్రమ సమస్యలు పరిష్కరిస్తాం : సీఎం

వేటపాలెం మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ క్యాష్యూ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి జీడిపప్పు పరిశ్రమ ఎదుర్కొంటున్న అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏ ఎమ్ సి) సమస్యలను వివరించారు. అసోసియేషన్ అధ్యక్షులు మేదూరి ఫణి రాఘవులు, మల్లాకన్నన్, ప్రత్తి వెంకట సుబ్బారావు, చుండూరి వెంకట రమణ సుబ్బారాయులు, మారుతి, పార్థ తదితరులు పాల్గొన్నారు. సమస్యలను శ్రద్ధగా విన్న సీఎం తక్షణమే పరిశీలించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వేటపాలెం దత్తక్షేత్రం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లబ్ధిదారులకు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని చికిత్సల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లు అన్నారు.అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ప్రజాసంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర,మండల టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం అభివృద్ధికి నాంది

### సైడు డ్రైనేజీ శంకుస్థాపనతో వేగం పెంచిన ఎరిక్షన్‌బాబు - ప్రజాదర్బార్‌లోనే సమస్యల పరిష్కారం

### శంకుస్థాపన, ప్రజాదర్బార్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణ అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం ఉదయం పర్యటన చేపట్టారు. ఉదయం పట్టణంలోని పాత రిజిస్టర్ ఆఫీస్ సమీప మసీదు ఆవరణలో సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. స్థానిక ప్రాంతంలో మురుగునీరు నిల్వ, చెరువులుగా మారే వీధులు, దుర్వాసన సమస్యలు ప్రజలను చాలాకాలంగా ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో ఈ డ్రైనేజ్ నిర్మాణం ఒక కీలక నిర్ణయంగా ఆయన పేర్కొన్నారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ, "పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపరచడం మా మొదటి కర్తవ్యం. ప్రతి వీధి, ప్రతి కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నేను ఇక్కడే కొనసాగుతుందని అన్నారు. ఆపై ఆయన టిడిపి కార్యాలయానికి చేరుకుని ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేషన్ సమస్యల నుంచి పింఛన్లు, రోడ్ల మరమ్మతుల నుంచి విద్యుత్ సమస్యల వరకు ప్రతి అంశాన్ని ప్రజలు నేరుగా ఎరిక్షన్ బాబుకు వివరించారు. ఆయన ఒక్కో సమస్యను శ్రద్ధగా విని, వెంటనే సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఎరిక్షన్ బాబు అందజేశారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు, త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, తోట మహేష్ నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాగా ప్రకటనతో సంబరాలు

కంభం, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా కంభంలో జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ శ్రేణుల సంబరాలు చేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ప్రకటించటంతో కంభం టౌన్‌లోని శ్రీకృష్ణ మినీ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తించి జిల్లా ఇచ్చే బాధ్యతలు నేను తీసుకుంటారని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి త్వరగా జిల్లా ఇవ్వడంతో మార్కాపురం జిల్లా ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, మార్కాపురం జిల్లా సాధనలో ప్రధాన పాత్ర పోషించిన గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి, మార్కాపురం జిల్లా ఉద్యమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్ బేస్తవారిపేట మండల



అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రోగ్రాం కమిటీ సభ్యులు మల్లికార్జున, కంభం మార్కెట్ డైరెక్టర్ దమ్ము తిరుపాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి సురేష్, మండల నాయకులు సంధు నారాయణ కర్ణ శివ, కోళ్ల రమణ, బండ్లమూడి బాల ఈశ్వరరావు, పాలబత్తిన శ్రీనివాసులు, గుర్రాల రామకృష్ణ, బండి రంగయ్య, బాలరాజు, శివశంకర్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖంగా ఉంటేనే దేశం బలపడుతుంది: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: రైతు చెమట ప్రతి బొట్టే మనందరికీ అన్నం కాబట్టి రైతు కోసం ప్రతి పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా అమలు చేస్తోంది రైతుకు వచ్చే ఒక్క రూపాయి కూడా మధ్యలో ఎవరి చేతిలో ఆగదు ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాల్లోకి జమ చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బొట్ల గూడూరు గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు తో కలిసి



అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు పొందిన లబ్ధిదారులతో స్వయంగా కలిసి వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. మీ సమస్యలు చిన్నవైనా పెద్దవైనా నేరుగా నాకు చెప్పండి రైతు కోసం రాత్రింబవళ్లు పనిచేయడానికి నేను ఎప్పుడూ సిద్ధం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆర్ వాసుదేవరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ జైన్ లుద్దీన్, ఏవో అబ్రహం లింకన్, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, కోటపాటి నరసింహారావు, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై ఎస్ఐ అంకమ్మ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి నడపడం, పరిమితికిమించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకోవడం, సౌండ్ బాక్స్ అమర్చటం, జాతీయ రహదారిపై అది వేగంగా నడపడం, 15 నుంచి 20 మంది కూలి పనులకు తీసుకెళ్లడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం సరైన పత్రాలు లేకపోవడం వంటి నిబంధనలను అతిక్ర మించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



# మండల స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ సెలక్షన్స్ ప్రారంభం

పంగులూరు, మేజర్ న్యూస్: క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని మండల విద్యాశాఖాధికారులు కే నాగభూషణం, జి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని కొండ మంజులూరు ఎస్ ఆర్ జె ఆర్ వై జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ క్రికెట్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌ను ఎంఈఓలు నాగభూషణం, వీరాంజనేయులు ప్రారంభించారు. ఎంఈఓ వీరాంజనేయులు క్రికెట్ బ్యాటింగ్ చేసి ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. కేవలం విద్యలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, దానిద్వారా విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచడం కోసం ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తుందని ఎంఈఓ వీరాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఐ అనిత, జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ప్రతిమ, మండల ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ ఏ హనుమయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి





త్రిపురాంతకం, మేజర్ న్యూస్: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాలాదేవి త్రిపురాంతకంలో స్వయం భూ భాగవలసిన శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారిని శ్రీమతి బాలా త్రిపురసుందరీ దేవి అమ్మవారిని పూజలు చేసి దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధి కారి అనిల్‌కుమార్ మండల విద్యాశాఖ అధికారి తులసి మల్లికార్జున నాయక్ దేవస్థానం సిబ్బంది కిషోర్ మాలాదేవి నీసాదరంగా స్వాగతం పలికారు. అనంతరం త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయంలో అభిషేకములు నిర్వహించి దర్శిం చుకున్నారు. దేవస్థానం శివాలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ అభిషేకములు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరిదేవి ఆలయంలో పూజ నిర్వహించి దర్శించుకున్న అనంతరం పాలంక ప్రసాద్‌శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు దేవస్థానం కార్యనిర్వహణాధికారి మాలాదేవికి శేషవస్త్రాలు పసుపు కుంకుమలు బహుకరించి ఆశీర్వదించారు.

# పూలే సమతా భావజాలమే దేశానికి ఆదర్శం: ప్రొఫెసర్ హరిబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబు అతిథి ఉపన్యాసం చేస్తూ పూలే మొట్టమొదటి స్త్రీ విద్య కు నాంది పలికిన మహోన్నతుడని ఆనాటి సాంఘిక దురాచారాలను అసమానతలను ప్రతిఘటించి సామాజిక సంస్కరణ ఉద్యమానికి మొట్టమొదట పోరాడినటువంటి పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి ప్రొఫెసర్ జి. రాజమోహన్ డిఓఏఓఎస్డి, సిఈ సోమశేఖర, ఎన్ఎస్ఎస్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



# నూజివీడు నుండి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బోల్తా

## 8 మందికి స్వల్ప గాయాలు ముగ్గురికి తీవ్ర గాయాలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దలకట్ట గ్రామం సమీపంలో నూజివీడు ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మద్దలకట్ట గ్రామం సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. నూజివీడు నుండి శ్రీశైలం వెళుతున్నఆర్టీసీ బస్సు శుక్రవారం బోల్తా పడింది బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో8 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను108 అంబులెన్స్‌లో దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 40మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సులోఇరుక్కొని ఉన్న ప్రయాణికులను మద్దలకట్ట గ్రామ ప్రజలు బస్సు ఉన్న



క్షతగాత్రులను బయటికి తీశారు. వీరిలోముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరి పరిస్థితి ఆందోళన కరంగా ఉండడముతో మెరుగైన వైద్య చికిత్సకొరకు గుంటూరు వైద్యశాలకు తరలించారు. స్వల్పగాయాలైన, 8 మందిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే దోర్నాల ఎస్ఐ వి.మహేష్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి గాయాలైన ప్రయాణికులకు సహాయ



సహకారాలు అందించారు. దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మార్కాపురం ఇంచార్జ్.సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పరామర్శించారు. క్షతగాత్రులకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ టి.ఎల్ ప్రసూనదేవి, చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

## జ్యోతిరావుపూలే జీవితం స్పూర్తిదాయకం

### సిపియం నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహాత్మా జ్యోతిరావుపూలే జీవితం స్పూర్తిదాయకం తీసుకుని సమాజాభివృద్ధికి కృషిచేయాలని సిపియం నాయకులు అన్నారు. శుక్రవారం మండల సిపియం కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సిపియం మండల కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన జ్యోతిరావుపూలే బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. అదేవిధంగా రైతుల పంటలకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నారని రైతుల ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాసమస్యలను పరిష్కరించాలని సిపియం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లాకార్యదర్శి వర్గసభ్యుడు సయ్యద్ హనీఫ్, జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, నాయకులు యస్.తిరుపతిరెడ్డి, రత్నారెడ్డి నరసింహులు, రమేష్ పాల్గొన్నారు.

## బోయపాటి రాజబాబు పొలంలోని గంజాయి మొక్కలు ధ్వంసం

### మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం లోనిజమ్మి దోర్నాల గ్రామం నకు చెందిన బోయపాటి రాజబాబు పొలములో గంజాయి మొక్కలు ఉన్నట్లు విశ్వాసనీయ సమాచార మేరకు మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, స్టేషన్ సిబ్బంది బోయపాటి రాజబాబు మిరప పంట పొలములో అక్కడక్కడ పెంచిన గంజాయి మొక్కలను గుర్తించి మధ్య వర్తుల సమక్షంలో పీకి ధ్వంసం చేశారు. ఎక్స్చేంజ్‌అధికారులు శుక్రవారం తెలిపారు. బోయపాటి రాజబాబును అరెస్ట్ చేసి,ఎన్.డి పిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడమైందని తెలిపారు. ఈ దాడి కార్యక్రమంలో డి.బాలయ్య,అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, మార్కాపుర్, ఎం.వెంకట రెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మార్కాపుర్, ఎం.గోపాల కృష్ణ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, మార్కాపుర్, అలాగే మార్కాపుర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తేవాలి

### రైతు సంఘం కార్యదర్శి ఢాకాల పుల్లయ్య



బేస్తవారిపేట,మేజర్‌న్యూస్:ప్రభుత్వం వెంటనే ధాన్యంకొనుగోలు కేంద్రాలను తెరవాలని ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ఢాకాల పుల్లయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ.2,400లు మద్దతు ధర ప్రకటించినప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో చేసేదేమీ లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారని, మిగిలిన ధాన్యం కూడా కొనుగోలు చేసే లోపు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను తెరవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల వైద్య, రక్తదాన శిబిరం




పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల 4 సంవత్సరం విద్యార్థుల పాఠ్యాంశంలో భాగంగా ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 60మంది విద్యార్థులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని వారు రక్తదానం చేశారు. అదేవిధంగా శుక్రవారం సాయంత్రం నికరంపల్లి గ్రామంలో ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కిరణ్ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ మోహన్ ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ మృదుల పాల్గొని శిబిరానికి వచ్చిన ప్రజలను పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఆర్‌వి ఎస్‌కే రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ

కొమరోలు, మేజర్‌న్యూస్: సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ నిర్వహించి ప్రజలకు మేలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్.సత్యం చింతలపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన స్వామిత్వ గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి సారె రమణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమం. ఈ పథకంలో సర్వే స్వామిత్వ అంటే గ్రామ ప్రాంతాలలో గ్రామాల సర్వే, ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీతో మ్యాపింగ్ ఇది గ్రామీణ భారతదేశానికి సమగ్ర నివాస ఆస్తి యాజమాన్య పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ చేయడం లేదా స్వామిత్వ భారతదేశంలోని పౌరులకు వారి ఆస్తిని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా వారికి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడం. ఇది గ్రామీణ భారతదేశానికి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ధ్రువీకరణ పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలో స్వామిత్వ ద్వారా నిర్వహించిన సర్వేను స్థానిక డిప్యూటీ ఎంపీడీవో స్వామిత్వ కోఆర్డినేట్ అధికారి జెసిహెచ్ చెన్నారావు ఆస్తుల యజమానుల వివరాలను సభలో వివరించగా, అనంతరం సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన తీర్మానం చేసి, యజమానుల అంగీకారం తీసుకొని, ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాకపోవటంతో స్వామిత్వ సర్వేను ధ్రువీకరించి 505 మందికి వారికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పుల్లారెడ్డిపల్లె సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## కష్టకాలంలో ప్రజలకు అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి డిఎస్ఓ పద్మశ్రీ మత్స్యశాఖ ఏడి శ్రీనివాసరావు ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు తహసీల్దార్ కె.శాంతికుమారి, ఎంపీడీవో శ్రీకృష్ణ, ఎఫ్డిఓ అధికారులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, జాలరాం, మండల తెలుగు యువత అధ్యక్షులు దేవప్రసాద్, క్లస్టర్ అధ్యక్షులు జాలరామయ్య, ఎంపీటీసీ నరసింహారావు, ఉప సర్పంచ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సింగన్నపాలెంలో రైతన్న మీకోసం

### రైతన్న మీకోసంలో పాల్గొననున్న గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగనపాలెంలో శనివారం జరిగే రైతన్న మీకోసం కార్యక్రమంలో దర్శన చేసుకోకు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. సింగన్నపాలెం గ్రామంలో రైతన్న మీకోసం అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యం కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొంటారు. నియోజకవర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్లు/ యూనిట్/బూత్ ఇంచార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

## వెంకటాపురం పాఠశాలకు వాటర్ ట్యాంక్‌ను అందించిన వాసవి వనిత క్లబ్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి వనితా క్లబ్ సభ్యులు వాటర్ ట్యాంకును అందజేశారు. 207ఏ రీజియన్ 4 వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు జరిగినటువంటి డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా తూర్పు వెంకటాపురం నందు కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల హెడ్మాస్టర్ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులకు దర్శనాపురి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ దేసు సంధ్యారాణి, కార్యదర్శి కొల్లూరి సుశీల, కోశాధికారి తెల్లాకుల సత్యలక్ష్మి ఆధ్వర్యంలో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను ఆర్ఎస్ కొల్లా సుజాత, వాసవియన్ కొల్లా పద్మ సమక్షంలో అందచేశారు.



# పిజిఆర్ఎస్ అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: జెసి

**సూర్య ప్రతినిధి బాపట్ల**



ప్రజల ఇబ్బందులను గుర్తించి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నాల్గోశుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అన్ని మండల తహసి ల్దారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆమె మాట్లాడారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, విచారించాలని ఆదేశిం చారు.పీజీ ఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని తక్షణమే పరిష్కరిఁచాలన్నారు. డిసెంబర్ ఒకటో తేదీన పింఛన్ నగదు పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బ్యాంకుల నుంచి తక్షణమే నగదు డ్రా చేసుకుని పింఛన్ పంపిణీ సిబ్బందికి ఇవ్వాల న్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజ కవర్గంలోని ఐదు మండలాలు విడిపోతు న్నాయని డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రద ర్శనకు ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకురుపాడు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం బొద్దుకురుపాడు సర్పంచి మందా శ్యాంసన్, ఉపసర్పంచి పులి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నందు జిమ్స్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాదాల పూజిత, వారి వైద్య బృందం పాల్గొన్నారు. ఇందులో గ్రామంలో 70 మంది ప్రజలు హాజరయ్యారు. అందులో 20 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ల కొరకు ఏర్పాటు చేయటం, 20 మందికి ఉచితంగా కంటి చుక్కల మందులు ఇవ్వడం జరిగింది వైద్యులు తెలిపారు.



## పందిళ్లపల్లి పిహెచ్‌సికి తాళం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) 24 గంటలు సేవలు అందించాల్సి ఉండగా, శుక్రవారం సాయంత్రం సిబ్బంది ముందుగానే ఆసుపత్రికి తాళం వేసి వెళ్లిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసరాగా ఉండాల్సిన ఆసుపత్రి మూసివుండటంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన పీహెచ్సీ ఇలా మూతపడటం ఎలా సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. సిబ్బంది బాధ్యతారాహిత్యం కారణంగా ప్రజలు అనవసరంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు మండిపడ్డారు. ఈ విషయంపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఆదాయ వనరులు లేని జిల్లాను ఇస్తారా!



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎలాంటి ఆధాయ వనరు లేని మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం శోచనీయమని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్బంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కొత్త జిల్లా ఏర్పాటుతో వాటి పరిధిలోని ప్రాంతాలంతా పురోగతి సాధించేలా ఉండాలని ఆయన అన్నారు. ఇందుకోసం మంచి ఆధాయమిచ్చే ప్రాంతాలను కూడా కొత్త జిల్లాలలో కలపాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త జిల్లా మార్కాపురంలో శ్రీశైలంను కలకపోగా దర్శి, దొనకొండను కూడా కలపకుండా మరింత అన్యాయం చేశారని ఆయన విమర్శించారు.

## నియోజకవర్గ కార్యాలయంలో ప్రజాదర్బార్





రేపల్లె, మేజర్‌న్యూస్: ఇప్పుడు ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజా సమస్య పరిష్కాకారానికి కృషి చేస్తున్నం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా బాధితుల నుంచి వినతిపత్రాలను సేకరించి తక్షణమే పరిష్కారం అయ్యే సమస్యల పట్ల అనగాని శివప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపి అధికారులను చరవాణి ద్వారా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అర్జీలు స్వీకరించడమే కాకుండా ఆ సమస్యలు వారం రోజు లోపు పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.గత ప్రభుత్వం లో ప్రజల దగ్గర కు నాయకులు వచ్చే వారు కాదు కానీ ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనా తీసుకు వచ్చిన ఘనత సీఎం చంద్రబాబు కే చెందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు జీవీ నాగేశ్వరరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు మాజీ కౌన్సిలర్ దున్న జయప్రద తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫెన్సింగ్‌కు యతిన్ శ్రీ కార్తికేయ ఎంపిక



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : పంది ళ్లపల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థి మేకపోతుల యతిన్ శ్రీ కార్తికేయ రాష్ట్ర స్థాయిలో మరో విజయపతాక ఎగురవేశాడు. డా. బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లాలోని మోరి జడ్‌పి హైస్కూల్‌లో ఈ నెల 24 నుండి 26 వరకు నిర్వహించిన అంతర్ జిల్లాల ఎస్.జి.ఎఫ్. అండర్%-%17 బాలుర ఫెన్సింగ్ పోటీల్లో ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించాడు.ఈ విజయంతో యతిన్ శ్రీ కార్తికేయకి డిసెంబర్‌లో మహారాష్ట్రలో జరగనున్న ఎస్.జి.ఎఫ్. నేషనల్ ఫెన్సింగ్ టీమ్ ఈవెంట్‌లో ఏపీ ఫాయిల్ టీమ్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది.విద్యార్థి విజయానికి శ్రమించిన బాపట్ల ఖేలో ఇండియా ఫెన్సింగ్ కోచ్ చిరంజీవి, పీడీలైన నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ బి. మోహన్‌రావు, ప్రధానోపాధ్యాయులు టి. దీప్తి ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు.మా పాఠశాల విద్యార్థి యతిన్ శ్రీ కార్తికేయ జాతీయ స్థాయికి ఎంపిక కావడం మాకు గర్వకారణం" అని ప్రధానోపాధ్యాయులు దీప్తి అభినందనలు తెలిపారు.యతిన్ శ్రీ కార్తికేయను గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు అభినందిస్తున్నారు.

## మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలె: ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఆయన విగ్రహానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించి, రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, హెచ్ఎమ్‌పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ,మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, షేక్ జంషీర్, కొట్టే నాగ ప్రసాద్ ,కోటా సురేష్ ,ఎమ్ చెంచిరెడ్డి ,సిహెచ్ తిరుపాలు, బుల్లా బాలబాబు ,గుడిపాటి ఖాదర్ ,షేక్ రహిమాన్ ,రోషన్ సంధాని ,బారా ఇమామ్, కరణం అరుణ తదితరులు ఉన్నారు.




## పూలే విగ్రహనికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్:సామాజిక వేత్త, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్బంగా చీరాల పట్టణంలోని కాంస్య విగ్రహానికిశాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకట సురేష్, మునిసిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసి ఛైర్మన్ కౌతరపు జనార్దన్, గుద్దంటి చంద్రమౌళి, టీడీపీ పట్టణ జనరల్ సెక్రటరీ మామిడాల సుబ్బారావు, తెలప్రోలు నాగేశ్వరావు, టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రామకృష్ణ,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు గుంటూరు మాధవరావు, లావేటి శ్రీనివాస్ తేజ, సయ్యద్ బాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంపని పాఠశాలలో పాల్ ల్యాబ్ ప్రారంభోత్సవం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల నందు పాల్ ల్యాబ్(పర్సన లైసెడ్ అడా ప్టివ్ లెర్నింగ్)ను వేమూరు మండల విద్యా శాఖధికారి ఐ. వేంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే బద్రీనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దీని వలన విద్యార్థి స్థాయిని బట్టి విద్య నేర్చేకో వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమము లో ఎంఈఓ 2 అంకా రావు,క్లస్టర్ హెడమాస్టర్ శ్రీనివాసరావు, రాంబాబు, పార్ధసారధి,సత్యవతి, ప్రకాష్,ఎస్ఎంసి ఛైర్మన్ విజయబాబు పాల్గొన్నారు.



## పేకేటి వివాహ వేడుకలో దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్ : పేకేటి దుర్గా ప్రసాద్, నాగమణి దంపతుల కుమార్తె శ్రావణి, కృష్ణాజిల్లా కంకిపాడు కు చెందిన పులివర్తి వెంకట భాస్కరరావు, వాణి దంపతుల కుమారుడు రవి చందు ల వివాహ వేడుకలు విజయవాడలోని గోకరాజు గంగరాజు కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధువు శ్రావణిని అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వధువు శ్రావణి మేనమామ శ్రీనివాసరావు దంపతులు, శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకటనారాయణ, నరసింహారావు అండ్ బ్రదర్స్, పేకేటి వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అర్ధరాత్రి వేళ గారపెంట గ్రామంలో కలకలం చోటుచేసుకుంది. తాటి శ్రీను నివాసా నికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన స్థానికు లను కలవరపరిచింది. ఘటన సమయం రాత్రి 12 దాటిన తరువాత జరిగిందని బాధితులు తెలిపారు. ఇంటి లోపలే చిన్నారులు నిద్రలో ఉండగా మంటలు ఒక్కసారిగా ఎగిసిప డటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అదృష్టవ శాత్తు చిన్నారుల్లో ఒకరు మంటల కాంతిని గమనించి వెంటనే పెద్దలను అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదం తప్పిపో యింది. ప్రాణ నష్టం ఏదీ జరగకపోయినా ఇంట్లోని బీరు వా, బట్టలు, టీవీ సహా మొత్తం సామాన్లు పూర్తిగా కాలిపో యాయి. చిన్నారులు నిద్రలోనే ఉన్నారు. ఒక్కసారి మం టలు పెరిగితే ఊహించలేని ప్రమాదం జరిగేది అంటూ ఆయన భార్య కన్నీరు మున్నీరు కార్చారు.గుర్తు తెలియని వ్యక్తులు దాడితో గ్రామం షాక్‌కు గురైంది. అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. గ్రామస్తులు మాత్రం గాటపెంట గ్రామంలో భద్రతను కట్టుదిట్టం చేయాలని,అలాగే బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పశ్చిమ ప్రకాశం ఇక సస్యశ్యామలం

**పశ్చిమ మార్కాపురం జిల్లాగా ప్రకటించడంపై సీఎం చిత్రపటానికి కార్యకర్తల పాలాభిషేకం**

**రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు**

**ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుతున్న కూటమి: ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



మార్కాపురం, మేజర్‌న్యూస్: అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సస్యశ్యామలం కానుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం జిల్లా ప్రకటించడంపై పట్టణంలోని 32 వార్డుల్లో శుక్రవారం సాయంత్రం కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ, సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారని చెప్పారు. దోచుకోవడం దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. మార్కాపురం జిల్లాగా ప్రకటించడం ప్రకటించడం వల్ల ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కోటను ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకుంటానన్నారు. అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందులకి పూలవర్షంతో స్వాగతం పలికారు. అనంతరం మహిళలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కందుల రామిరెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజలను తిప్పించుకోవొద్దు

**ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలి**

**'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఆయన నివాసంలో నిర్వహించిన 'ప్రజా ధర్బార్'కు నగర ప్రజలు తరలివచ్చారు. వారి నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 5న 'మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్': కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే నెల 5న జరిగే మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంపై ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఈ విషయంపై శుక్రవారం ప్రకాశం భవనం నుంచి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు, క్లస్టర్ హెచ్.ఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను, దాతలను, ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించడంలో ఎలాంటి లోపం ఉండకూడదన్నారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించటంతో పాటు వారి సూచనలు, సలహాలను కూడా తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వంద రోజులలో అమలు చేయనున్న విద్యా ప్రణాళికను కూడా తల్లిదండ్రులకు వివరించి, ఉత్తమ ఫలితాలు రాబట్టడంలో వారు కూడా సహకరించేలా కోరాలని విద్యాధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కేవలం చదువు పైనే కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలలో మౌలిక సదుపాయాల నిర్వహణ పై ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన చెప్పారు. సురక్షిత తాగునీరు విద్యార్థులకు అందించాలని పునరుద్ఘాటించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి పత్రాల కోసం వాట్సప్ ద్వారా ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిన సేవలపైనా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ నిర్దేశించారు. ఈ సమావేశంలో డిఇఓ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రేపు శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యుల అధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం రాత్రి హరిహరసుత అయ్యప్పస్వామి నగరోత్సవం మహాపడి భజన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా అత్యంత వైభవంగా సర్వ దీక్ష స్వాములు, చిన్నారులు, మహిళల జ్యోతులతో నిర్వహించే శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం ఆదివారం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నగరోత్సవం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుంచి ప్రారంభమై చీమకుర్తి ప్రధాన రహదారి మీదుగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుందని తెలిపారు. నగరోత్సవంలో భజన బృందాల భక్తి పాటలు, మహిళా భక్తుల కోలాటాలు, బాజా బజంత్రీలు, డప్పు విన్యాసాలు, కళాకారుల వేష ధారణలు, సర్వ దీక్ష స్వాముల అయ్యప్పస్వామి భక్తి పాటలు, విద్యుత్ దీపాలతో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం భక్తిశ్రద్ధలతో, కనుల పండువలా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు, చిన్నారులకు శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులతో కలసి ప్రసాదాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**మహాపడి భజన, స్వాములకు భిక్ష**

నగరోత్సవం అనంతరం రాత్రి 9 గంటలకు సర్వ దీక్షా స్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ, గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు మహాపడి భజన నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## 'చాయ్ 3.0'తో ప్రజల్లోకి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**మొదటి పేజీ తరువాయి** ఇంటింటికి వెళ్లి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాలు వంటి అంశాలను పరిశీలించారు. ప్రతి సమస్యపై సంబంధిత అధికారులను వెంటనే పిలిపించి వివరాలు అడిగి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టిడిపి నియమించిన కుటుంబ సాధికార కమిటీ (కెఎస్ఎస్) సభ్యులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను సేకరించి, అవి చిన్నవైనా.. పెద్దవైనా అన్నింటిని నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు చేరువ కావడం ద్వారానే వారి అసలు సమస్యలు వెలుగులోకి వస్తాయని, కార్యాలయంలో కూర్చొని వినడం కన్నా ఇంటి వద్దకు వెళితేనే అధిక ప్రయోజనం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలతో రోజూ కలిసి ఉండటం వల్లనే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రభుత్వం వచ్చాక నాగులచెరువు పూడిక తీయడంతో నీటి సమస్య లేకుండా ఉందని పలువురు తెలిపారు. గత ఎమ్మెల్యేలకు భిన్నంగా వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, టౌన్ అధ్యక్షుడు, వార్డు అధ్యక్షుడు, కెఎస్-ఎస్ సభ్యులు, కూటమి శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజారోగ్యానికి కట్టుబడి ఉన్న కూటమి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను ఎత్తిచూపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇనాం భూములకు పెట్టుబడి సాయాన్ని అమలు చేయలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇనాం భూములకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. రైతన్నలకు వ్యవసాయ పనిముట్లను 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు.

**బీటీ రోడ్లు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**

రైతుల సేవలో మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం పి.గుడిపాడు గ్రామంలో కొత్తగా రూ.1.77 కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఎన్‌హెచ్5 నుంచి పి.గుడిపాడు వరకు రూ. 80 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును, ఎన్‌హెచ్5 నుంచి అలవలపాడు వరకు రూ. 60 లక్షలతో తారు రోడ్డును, ఎన్‌హెచ్5 నుంచి కుర్రవానిపాలెం వరకు రూ. 17 లక్షలతో నిర్మించిన మరో తారురోడ్డుతో పాటు రూ. 20 లక్షలతో నిర్మించిన పి.గుడిపాడు గ్రామంలో సిమెంట్ రోడ్లు, సైడు డ్రైయిన్లు ప్రారంభించారు.

# ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూడదు

చీరాల, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ మరియునిర్మూలన 2017 చట్టం పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపి ంచకూడదని చీరాల మున్సిపల్ చైర్మన్ మిం చాలా సాంబశివరావు పేర్కొన్నారు శుక్ర వారం డిసెంబరు ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియం త్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి నియంత్రణ సమీకృత వ్యూహం దిషా మరియు చీరాల మహిళా మండలి, హెల్ప్ స్వచ్ఛం ద సంస్థ టి ఐ ఆశా రేఖ మహిళా మండలి ఆధ్వర్యంలోహెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి వి సాగర్ అధ్యక్షతన




చీరాల మహిళా మండలి కార్యాలయ ంలోని సమా వేశాల్లో చీరాల మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి మహిళా పోలీసులకు శిక్షణ కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్ర మంలో పాల్గొన్న చీరాల రూరల్ సీఐ పి శేషగిరి రావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు ఆత్మస్థైర్యం కోల్పో కుండా వారికి మనోధైర్యం కలిగించాల్సిన బాధ్య త మనందరిపై ఉందని వారికి ప్రభుత్వ పథ కాలు మొత్తం చేరువ అయె విధంగా చూడాలని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తులు వ్యాధి ప్రభావం కంటే వారి పట్ల చూపించే వివక్షత వల్ల మనోధైర్యం కోల్పోయి మానసిక ఆందోళన గురై ఆత్మహత్యలు చేసుకో వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చీరాల మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ కె. వెంకట్రావు, ఏఎన్ ఎం సీయోని కుమా రి చీరాల మహిళా మండలి ఔట్రిచ్ వర్కర్లు పి. ఈలు చీరాల మున్సిపల్ పరిధి లోని మహిళా పోలీ సులు, మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం మద్ధతు ధర రూ.1,777లు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం లోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని స్థానిక మండల వ్యవసాయాధికారి వేమూ రి రమేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దారు మోహనరా వులు శు క్రవారం పరిశీలించారు. ట్రక్ షీట్ జనరేషన్ వివరాలు అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఓ వేమూరి రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం 75 కిలోలు రూ.1,777ల మద్ధతు ధరకు ఆర్ఎస్‌కేల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. తేమ 17 శాతం లోపు ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ఈ నెల 29,30 తేదీల్లో వర్షాలు పడే సూచనలున్నందున, వరి కోతలు నిలు పుదల చేయాలని రైతులకు సూచించారు. ఎక్కడైనా కోసిన పంటను వెంటనే ఆర్ఎస్‌కెలలో అమ్ముకోవాలన్నారు.



## రహదారిలోని గోతులు పూడ్చివేత

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నగరం -పిట్టలవానిపాలెం ఆర్ & బి రోడ్డులోని సిరిపూడి గ్రామం లో గల శ్రీ సిరిపూడమ్మ తల్లి ప్రవేశ ద్వారం సమీపంలో పెద్ద గుంతలు ఏర్పడి వాహనచోదకులకు యిబ్బందిగా మారి నందున పూడ్చివేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు రహదారిని పరిశీలించి గత కొంత కాలంగా పెద్ద పెద్ద గుంతలతో ఉన్న రోడ్డును పరిశీలించి యుద్ధప్రా తిపదికపై వెట్ మిక్స్‌తో రహదారిలోని గుంతలను జెసీబీతో పూడ్చినట్లు ఆయన చెప్పారు. రాత్రి సమయాల్లో వాహనచో దకులకు ఈ గుంతలు కన్పించక తరచూ ప్రమాదాలు గురౌతున్నారు. ఇది తెలిసికున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు గుంతలను పూడ్పించటంతో పలువురు అభినందించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ ఆవరణలో భారత దేశంలోని మొట్టమొదటి సంఘ సంస్కర్త మహిళాభ్యుదయవాది మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిన శుక్రవారం స్థానిక ఏ పి ఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది ఇకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అంటరాని తనం నిర్మూలన కోసం బాగా పాటుపడ్డార న్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి,డిప్యూటీ ఎంపీ డీవో విజయబాబు,డీటి అనగాని శాంతలక్ష్మి, ఏవో



జలజ,ఆర్ఐ మంద్రు జక్రయ్య,సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న,సిసి లు రజనికుమారి, నరేంద్ర,ఎం ఎస్ ఏ శిరీష,రెవెన్యూ కార్యాలయ జేఏ శ్రీనివాసరావు,జేఏసీఏ ఎలిచర్ల యస్వంత్ కింగ్స్,డ్వాక్రా మహిళలు,యానిమేటర్లు,మండల ప్రజా పరిషత్,రెవిన్యూ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## వినయ్ రాజు ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత సామాజిక పునరుద్ధరణ చరిత్రలో ప్రగతికి పునాది వేసిన మహానుభావులలో మహాత్మ జ్యోతిరావు గోవిం దరావు పూలే ఒకరు. ప్రతి మానవుడు సమా నుడే అని నమ్మిన ఈ మహాసంస్కర్త వర్ధంతి సందర్భంగా పాత ఎండిఓ ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియా డారు.జ్యోతిరావు పూలే కులవివక్షలకు వ్యతిరే కంగా సాగిన నిరంతర పోరాటయాత్ర. 1848లో భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి పుణెలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రార ంభించడం భారత మహిళా విద్యా చరిత్రలో



మహాశకేతం. ఆ సమయంలో బాలికలు చదవ డం నేరంగా భావించబడినా, పూలే దంపతులు వెనుకడుగు వేయకుండా పాఠ శాలలు స్థాపించి, సామాజిక అజ్ఞానాన్ని చెదర గొట్టారు అని తెలిపారు. నియోజకవర్గ భీమ్ ఆర్మీ పార్టీ ఇన్చార్జి కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## పవర్ డివిజనల్ ఆఫీసులో పూలే వర్ధంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బాపట్ల డివిజన్ ఆఫీస్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమాలు జి. భాస్కర రావు, ఈఈ, ఎమ్. భాస్కర్ రావు, ఈఈ, టి. శ్రీనివాసరావు, ఎడిఈ, టివి ఏఈలు ఇతర అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొని నివాళులు అర్పించారు. సందర్భంగా ఈఈ, భాస్కరరావు మాట్లాడుతూ



మహాత్మా పూలే చూపిన మార్గం నేటికీ సమాజానికి వెలుగు చూపుతోందని సమానత్వం విద్య న్యాయం ఈ మూడు సూత్రాలు ఆయనకు జీవన శాసనం అని కొనియాడారు.

## ఇంటి పన్ను చెల్లింపులలో ప్రజలకు ఇక్కట్లు

కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఆన్లైన్ విధానంలో పన్నులు చెల్లించాలంటూ పంచాయ తీలకు ఆదేశాలు జారీ చేయడంతో గ్రామ పంచా యతీలకు ప్రజలు చెల్లించాల్సిన ఇంటి పన్నులు విష యంలో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాల ప్రకారం గతంలో పంచాయతీ సిబ్బంది గ్రామాల్లోని ప్రతి ఇంటికి వచ్చి నవంబర్ నెలలో ఇంటి పన్నులు డిమాండ్ నోటీసులు అందజేసేవారు. ప్రతి సంవత్స రం మార్చి నెలలోపు ప్రజలు వారి ఇంటి పన్నును నవంబర్ నెల నుండి మార్చి లోపు పంచాయతీ సిబ్బందికి ఇంటి పన్నులను జమ చేసేవారు. అయి తే ప్రస్తుతం పంచాయతీ సిబ్బంది ఇప్పటివరకు ఇంటి పన్ను డిమాండ్ నోటీసులను కూడా ప్రజలకు అందజేయలేదు. ఇంటి పన్ను ఎంత చెల్లించాలో కూడా ప్రజలకు తెలియడం లేదని ప్రజలు పంచాయతీ సిబ్బందిని ఇంటి పన్నులు ఎంత చెల్లించాలో అని అడిగి అడుగుతుంటే మీ సెల్ ఫోన్ లో చూసుకోవచ్చని సమాధానం ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంత మందికి సెల్ ఫోను ఉంటాయి, ఒకవేళ ఫోను ఉన్న ఏ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలో, ఆ యాప్ పేరు ఏమిటో ఇలా ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాగే కరెంటు డిపార్ట్మెంట్ కూడా ఆన్లైన్లో చెల్లింపులు విధానం అమలు చేస్తే విద్యుత్ బకాయిలు పెరిగి పోవడంతో తిరిగి బిల్ కలెక్టర్ ద్వారా పంచాయతీ ల వద్ద విద్యుత్ బిల్లులను చెల్లించే విధంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇంటి పన్నుల విషయంలో కూడా ప్రజలకు ఆన్లైన్ చెల్లింపు తెలియక బకాయిలు పెరిగిపోయే అవకాశం ఏర్పడుతుందని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం ఏదైనా దశల వారీగా సంస్కరణలు అమలు చేయాలని ఉన్నఫ లంగా ఒకేసారి ప్రజలపై డిజిటల్ ఆన్లైన్ పేమెంట్లు అంటూ ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నారని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.



## చీరాల రోడ్ల విస్తరణ ప్లాన్‌ను పరిశీలించాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మరియు చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం చీరాల లో రోడ్లు విస్తరణకై మాస్టర్ ప్లాన్ విషయాన్ని పునః పరిశీలించమని, నూతన మాస్టర్ ప్లాన్ వల్ల ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడతారని అని ప్రజల తరఫున అర్జీని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటి మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో అక్షంతల శ్రీనివాసరావు గారు, శ్రీరామ్ సాంబ శివరావు గారు, శ్రీరామ్ సురేష్ , బొంబాయి సురేష్, అమరలింగేశ్వర రావు అరవపల్లి మాణిక్యరావు వెంకటేశ్వరరావు మరియు తదితరులు ఉన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల గడియార స్తంభం దగ్గర మహాత్మ జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి ని పురస్కరించుకుని చీరాల దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప మానవతా మూర్తి జ్యోతిబాపూలే అని కొనిడారు.కార్యక్రమంలో అబ్దుల్, షరీఫ్, రహమత్, ముని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావ్‌పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతి రావ్ పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి జీవితంలో ఎదగాలని, వైకల్యాన్ని జయించి ముందుకు సాగాలని చైతన్య బధిరుల పాఠశాల విద్యార్థుల్ని ఉద్దేశించి మాజీ ఐఏఎస్ అధికారి జి ఎస్ ఆర్ కె ఆర్ విజయ్ కుమార్ ఉద్భోదించారు. పూలే చిత్రపటానికి విజయ్ కుమార్ విజయ శ్రీ లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పూలే దంపతు లు చేసిన త్యాగం వల్లే స్త్రీ లు సమాజంలో అక్షరాస్యులుగా ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, పూనూరి ఆరోగ్యం , ప్రిన్సిపాల్ సురేంద్ర, ఎల్సీపీ జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు. వెంకటేష్. శోభన్, జై భీమ్ చంటి, మంచు హనుమంత్ రావు, రామ్ బాబు, రాజ పాల్గొన్నారు.



## అద్దంకిలో రైతన్నా మీకోసం

అద్దంకి, మేజర్‌న్యూస్: రైతన్నా... మీకోసం లో వ్యవసాయంలో ముఖ్యమంత్రి పంచ సూత్రాల పాత్ర ఎంతో విలువైందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మణికేశ్వరం గ్రామం లో సిబ్బంది తో కలిసి రైతుల ఇంటి వద్ద కు వెళ్లి కరపత్రాలు అందించి వ్యవ సాయం లో నూతన పద్ధతులు, సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయా లని సూచించారు. కార్యక్రమం లో షేక్ కరుముల్లా, లగ్గిసెట్టి అంజ య్య, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వం నమోదు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ సంవత్సరం జూలై మాసంలో ప్రారంభించారు. గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొగ్రి. పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో గిద్దలూరు మండల పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమి కోన్నత ఉన్నత, ఎయిడెడ్ మరియు ట్రైబల్ పాఠ శాలల్లో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను 380 మందిని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్య లుగా చేర్పించి జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన మండలంగా గిద్దలూరు మండల శాఖ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పిచ్చయ్య మాట్లాడుతూ ఈ రికార్డు సాధించడానికి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి మార్గదర్శకత్వం లోపాటు సీనియర్ సంఘ నాయకులు మరియు మండల శాఖ బాధ్యుల సహకారంతో అందరం సమిష్టిగా కృషి చేశామ న్నారు. సభ్యులుగా చేరిన ఉపాధ్యా యులకు వృత్తిపరమైన విషయాలల్లో సహకా రాన్ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేస్తుంద న్నారు. సభ్యులకు వృత్తిపరమైన సమాచారాన్ని, ఆన్లైన్ పనుల ను యూ.టి.ఎఫ్ కార్యాలయంలో చేస్తున్నామ న్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్య క్షులు రమణారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ సుబ్బారా యుడు, సంఘ నాయకులు మహానంది రెడ్డి, రం గారెడ్డి, రామచంద్ర రెడ్డి, ఆవులరాజు, బాల వెంకటే శ్వర్లు, సభ్యులు హకీం, మస్తాన్, ప్రతాప్ రెడ్డి సలాం షేర్ ఖాన్, రంగనాయకులు,జీవన్, ఆరీఫ్ పాల్గొన్నారు.



## రైల్వే ట్రాక్ పక్కనే ఇసుక అక్రమ తవ్వకాలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామం రైల్వే ఎర్రగేటు సమీపంలో రైల్వే ట్రాక్‌కు ఆనుకొని ఉన్న వ్యవసాయ భూముల్లో అక్రమంగా ఇసుక తవ్వకం కొనసాగుతోంది. స్థానికుల సమాచారం మేరకు సుమారు ఒక ఎకరం భూమిలో ఐదు అడుగుల లోతు వరకు ఇసుకను తవ్వి బయటకు తీసి విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ అక్రమ తవ్వకాల వల్ల రైల్వే ట్రాక్ అడుగుభాగం బలహీనపడే అవకాశముండటంతో రైలు రాకపోకలకు తీవ్ర ప్రమాదం నెలకొనే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ట్రాక్ కుంగిపోయి పెద్ద ఎత్తున రైలు ప్రమాదాలు సంభవించవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, రైల్వే అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టి, రైల్వే భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి




రేపల్లె , మేజర్‌న్యూస్: సమాజం లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం ద్వారా పచ్చదనం పెరిగి మనకు కావలసిన ఆక్సిజన్ అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ సూచించారు. శుక్రవారం దత్తత గ్రామమైన బేతపూడి పంచాయతీలో శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం చివరి రోజును పరిష్కరించుకొని ఎంపీ యూపీ పాఠ శాలలో మొక్కలు నాటి అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పట్ల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన కార్యక్రమాలు గ్రామానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరఘవయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజం పట్ల అవగాహన కలిగి సమాజంలోని మంచి చెడులను ఎదుటి వ్యక్తులకు చెప్పే విధంగా చైతన్యం కావాలని ప్రతి గ్రామంలో పారిశుధ్యం పట్ల మొక్కలు నాటడం పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలూరి పద్మ, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డా. ఎం. నరసయ్య, ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావుపూలేకి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జోతిబా ఫూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫులే (1827 ఏప్రిల్ 11 నుంచి 1890 నవంబరు 28 వరకు) జీవించి ఉన్నారు. ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిర కాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు కొప్పుల నరసింహులు, యోగా టీచర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## పిల్లలకు ఆటల పోటీలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష సూచనల మేరకు పారా ఒలింపిక్స్ లో భాగంగా వేటపాలెం మండలంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల 5 నుండి 18 ఏళ్ల బాల, బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐఈఆర్‌పీ లు డి. ధనలక్ష్మి, ఆర్. శ్రీధర్ సమన్వయంతో నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు ఈ నెల 29న బాపట్లలో జరగనున్న జిల్లా స్థాయి ఆటల పోటీలకు అర్హత సాధించనున్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు జె. సుబ్బయ్య, ఐ. పురుషోత్తం, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు వాతావరణ పరిస్థితులు బట్టి హార్వెస్ట్ వేసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తమ యొక్క పంటను హార్వెస్ట్ చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవికుమార్ లు సూచించారు. శుక్రవారం. పేటేరు వరి కొనుగోలు కేంద్రమును మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబుతో కలసి సందర్శించి వరి కొనుగోలు ప్రక్రియలో మెళుకువలు పాటించవలసిన పద్ధతులు తెలియపరిచారు అలాగే వరి కొనుగోలు కేంద్రం నందు ఉండవలసిన ప్రాథమిక ఎక్విప్మెంట్ మొత్తాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్వెస్ట్ చేసుకున్న పంటను సురక్షితమైన ప్రదేశాలలో మాత్రమే ఆరబోసుకోవాలని తగు తేమశాతం రాగానే దగ్గర ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తమ యొక్క ధాన్యాన్ని మద్దతు ధరకు తక్కువ కాకుండా విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందు కోవాలని తద్వారా రైతులకు మంచి జరుగుతు ందని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవ దాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సూర్య ప్రకాష్,మండల వ్యవసాయ అధికారి అవ్వారి మహేష్ బాబు ఆర్ ఎస్ కె ప్రతినిధి రాయల్ బాబు కొనుగోలు కేంద్రం ప్రతినిధి పడమటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11 వ తారీఖున మహారాష్ట్రలో మాలి పని చేసే కుటుంబంలో ఆయన జన్మించారు. వీరు 1873 సెప్టెంబర్ 24న సత్యశోధ సమాజ్ స్థాపించి మహిళలకు దళితుల బహుజనులహక్కుల కోసం పోరాడారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు టౌన్ బూత్ నెంబర్ 203 ప్రెసిడెంట్ శ్వేతా, సింగరి సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నిబద్ధతతో పని చేస్తే పదోన్నతులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేస్తే పదోన్నతులు సత్కారాలు అవే వస్తాయని గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు శుక్రవారం పేటేరు పంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తూ మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన దాసరి పుష్ప కుమారుని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో అభివృద్ధి పనులను చేపట్టడంలో చెరగని ముద్ర వేసుకున్నారని అలాంటి ఉత్తమ అధికారిని పుష్పకుమారి పదోన్నతి పొందటం అభినందనీయ మ న్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ నిబద్ధతతో ఉద్యోగాన్ని తమ కేటాయించిన పనులను సత్వరమే పరిష్కరించే మంచి మనస్తత్వం కలిగిన కార్యదర్శి పుష్ప కుమారికి పదోన్నతి రావడం చాలా ఆనందదాయకమన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్, ఏవో రమేష్,కనపర్తి రవి కిరణ్,గుమస్తా రమేష్,బిల్ కలెక్టర్ సురేష్,లు కార్యదర్శి దాసరి పుష్ప కుమారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపు నిచ్చారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్( సిఐటియు) 18వ అఖిలభారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వెలిగండ్ల మండల సిఐటియు కమిటీ సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం ఏ అలేఖ్య ( రమణ) అధ్యక్షతన జరిగినది. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సీఐటీయూ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్లో జరగటం మన రాష్ట్రానికే గర్వకారణం .స్వాతంత్రోద్యమ వారసత్వంలో పుట్టి కార్మిక వర్గ ఆశయానికి అంకితమైన సమస్త సిఐటియు. దేశవ్యాప్తంగా యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యపరచడం సిఐటియు ఆశయము, కార్మిక కర్షిక ఐక్యతతో పెట్టుబడుదారి విధానాన్ని కూల్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించడం సిఐటియు లక్ష్యం .ఈ ఆశయ సాధన ద్వారానే కార్మిక వర్గం నేడు ఎదుర్కొనే సర్వ సమస్యలను పరిష్కరిస్తుందని సోషలి జమే ఒకటే నేటి సమస్యలకు సరైన మార్గమని , యావత్ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే మహోత్తర కర్తవ్యం ఎలా నిర్వహించాలో ఈ మహాసభ చర్చిస్తుందని, భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తుందని వారన్నారు. బొప్పరాజు అనంతలక్ష్మి, ప్రభావతి, దేవరకొండ కాశమ్మ ,రాయల వెంకటసుబ్బమ్మ, కాకర్ల నాగేశ్వరి ,ఆర్ రమాదేవి పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే

కనిగిరి, మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధింతి సందర్భంగా కనిగిరి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద ఉన్నటువంటి మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లా మాలకొండయ్య, దేపూరి వెంకటేశ్వర్లు, శివకాశయ్య సిద్ధాంతి బారా ఇమామ్ శివ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# వనరులన్నీ ప్రకాశం జిల్లాకేనా..



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జిల్లాల పునర్విభజన పేరిట ప్రభుత్వం చేస్తున్న కొత్త ఎత్తుగడ వెనకా ఏంటని పుల్లల చెరువు మండల వైసీపీ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్డి ప్రజల ఆవేదనను బహిర్గతం చేశారు. మార్కాపురం జిల్లాను ప్రకటించామంటూ చెప్పుకుంటూనే, ప్రాణవాయువు లాంటి దర్శిని పక్కకు నెట్టేయడం ఏ తర్కం? అని ఆయన ప్రశ్నించారు. 25 కిమీ దూరం కానీ ప్రకాశంలో ఉంచడం ప్రజలతో మోసం! మార్కాపురం-దర్శి దూరం కేవలం 25 కిలోమీటర్లు, దర్శి-దొనకొండ 20 కిలోమీటర్లు, అయినా దర్శిని ప్రకాశం జిల్లాలో ఉంచడం పూర్తిగా అన్యాయం అన్యాయం, అన్యాయమే! అని ఘాటుగా వ్యాఖ్యానించారు. అశ్వారావుపాలెం 60 కిమీ ఇదీ మార్కాపురం దట్ట ప్రాంతం ఇప్పుడున్న ప్రతిపాదన ప్రకారం అశ్వారావుపాలెంకు కూడా మార్కాపురం దగ్గరే. అలాంటి ప్రాంతాలను కూడా జిల్లాకు కలపకపోవడం ఏ కసి? అని ఆయన ప్రశ్నించారు. 2008 వరకూ దర్శే మనది ఇప్పుడు ఎందుకు దూరం పుల్లల చెరువు మండలంలోని 14

## 5 నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాగా ప్రకటించాలి

పంచాయతీలు 2008 వరకూ దర్శి నియోజకవర్గంలో భాగమేనని గుర్తుచేశారు. తర్వాత ప్రభుత్వం మార్చిందని చెప్పారు.దర్శి అంటే ప్రభుత్వ కార్యాలయాలు,ఆదాయ వనరులు, పరిశ్రమల అవకాశాలు, ఉపాధి, ఉద్యోగాలు ఇలా ఉన్న ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాలో కలపకుండా ప్రకాశంలో ఉంచడం ఎవరికీ ప్రయోజనం? అని ఆయన ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాలతోనే పూర్తి స్థాయి మార్కాపురం జిల్లా ప్రస్తుత ప్రతిపాదనలో మార్కాపురం జిల్లాలో ఉన్నవి మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, వై.పాలెం దర్శి కూడా చేరితేనే 'జిల్లా' అనే పేరు పూర్తి అర్థం వస్తుంది అని తెలిపారు.

**దర్శిని చేర్చితే ఆదాయం పెరుగుతుంది**
**- అభివృద్ధి వేగవంతమవుతుంది**

పశ్చిమ ప్రకాశం ప్రజలకు న్యాయం జరుగుతుంది అని దోమకాల వెంకటేశ్వడ్డి స్పష్టం చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షల మేరకు ఐదు నియోజకవర్గాల మార్కాపురం జిల్లానే కావాలి. అర్ధబాకి కాని జిల్లా వద్దు అని హెచ్చరించారు.



## మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఛీల్ రోడ్డులో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాల నాయకులు పూలే అభిమానులు గౌడ్, బాపట్ల రవికుమార్ ,ఉప్పాల మురళి చేజర్ల సతీష్, కొమ్మన బోయిన మణి యాదవ్, మద్దిబోయిన తాతయ్య ,మేధ శ్రీనివాసరావు చీమకుర్తి కృష్ణ చైతన్య, మాల్యాద్రి మారం రవికుమార్ , ఎల్లావుల సొహిత్ యాదవ్ కోమ్మన బోయిన ఫణి ,కాంద్రు శరత్ కుమార్, బోయిన సూరిబాబు పాల్గొన్నారు.



## షారద్ అహర్‌కు స్వాగతం పలికిన దేవరపల్లి రంగారావు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, శ్రీ జన్ కమిటీ పరిశీలకులు షారద్ అహర్, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశం లో ఏర్పాటు చేసిన శ్రీ జన్ కమిటీ పార్టీ స్థితి గతులు పరిశీలనలో భాగంగా బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు షారద్ఆహార్ శుక్రవారం చీరాల లో పర్యటించారు.చీరాల ఐటీసి అతిధి గృహానికి విచ్చేసిన శారద్ అహర్ కు పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి రంగా రావు శాలువాలు కప్పి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు.రాహుల్ గాంధీ ఆదేశాలు మేరకు జిల్లా స్థాయి లో పార్టీ ని బలోపేతం దిశగా నడిపేందుకు జిల్లాలోని పార్టీ సీనియర్ నాయకులను కలవడం జరిగిందని షారద్ అహర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురంను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రాంతీయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే జిల్లా ఏర్పాటులో భౌగోళిక సరిహద్దులను మరోమారు సమీక్షించి ప్రజలకు వ్యయప్రయాసలు లేకుండా చూడాలని ఆయన కోరారు.. దర్శి నియోజకవర్గాన్ని యథావిధిగా ప్రకాశం జిల్లాలో ఉంచడం సరికాదని అన్నారు.దర్శి ప్రాంతంలోని కురిచేడు, దొనకొండ మండలాలు మార్కాపురానికి కేవలం 30 కిలోమీటర్ల పరిధిలో ఉండగా, ప్రస్తుతం ఉన్న ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు 84 కిలోమీటర్ల దూరంలో ఉండటం ప్రజలకు ఎన్నో సమస్యలను సృష్టిస్తోందని తెలిపారు. వెలిగొండతో దర్శి రైతులకు సాగునీరు అందే అవకాశాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శిని మార్కాపురం జిల్లాలోనే కలపాలని ప్రజలు, రైతు సంఘాలు, మేధావులు, ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలు పెద్దఎత్తున కోరుతున్నారని డాక్టర్ ఏలూరి తెలిపారు. గ్రామాల నుంచి వస్తున్న అభిప్రాయాలు ప్రజలు తమ దైనందిన కార్యకలాపాలు, విద్య, ఉద్యోగ, ఆరోగ్య సేవలు, వ్యాపారం అన్నీ మార్కాపురంతోనే ముడిపడి ఉన్నట్లు స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. కురిచేడు, దొన కొండ, అంబవరం, సోమలమ్మగుంట, రామా పురం, పోదు, అరవపల్లి వంటి గ్రామాల ప్రజలు మార్కాపురం చేరుకోవడం ఎంతో సులభమని, అదే కారణంగా కొత్త జిల్లాలో తమ ప్రాంతాన్ని కలపాలని ఆతృతగా కోరుతున్నారని ఆయన వివరించారు. ప్రజల ఆకాంక్షను గౌరవించి దర్శిని మార్కాపురం జిల్లాలో చేర్చితే ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని, ఈ నిర్ణయం రాజకీయ పరంగా కాకుండా పూర్తిగా ప్రజా ప్రయోజనమేనని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.



## కనకదుర్గమ్మ తల్లి వార్షికోత్సవంలో ఆమంచి

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట ఇమామ్ నగర్‌లోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి 21వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులతో ప్రాంతం సందడిగా మారింది.కార్యక్రమానికి చీరా ల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన ఆయన, అమ్మవారి దయతో ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు, గ్రామస్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు కార్యక్ర మం విజయవంతం చేయడానికి కృషి చేసిన వలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.



## యువతకు వరంగా పిఎంఈజిపి

చిన్నగంజాం మేజర్‌న్యూస్: గ్రామీణ పేదల సామాజిక సమీకరణ, జీవనోపాధి మెరుగుదలకు ప్రధాని ముద్ర పథకం ఎంతో ఉపయోపడుతుందని మండల ఎంపీడీవో కె. ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండ లంలో వెలుగు-డిఆర్డిఎ ఆధ్వర్యంలో, ఎంపీ డీవో ధనలక్ష్మి అధ్యక్షతన చింతమంపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు 25, 50 లక్షల చెక్కులను పం పిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎంఈజిపి పథకం ద్వారా యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు అవకా శాలు లభిస్తున్నాయని పేర్కొ న్నారు. ఎపిఎమ్ సుబ్బారావు, సర్పంచ్ నారాయణ, సిసిఎల్యూ మాధవి, వెంకట స్వామి, వియోవోఏ ప్రమీల, పరిమళ, లితశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కూలీలందరికీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పచ్చాకు (పొగాకు) ముఠా కూలీలందరికీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో పచ్చాకు ముఠామేస్త్రిలు, కూలీలు, టోకర్ల సదస్సు జరిగింది. సదస్సుకు అన్నవరపు శేషారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పొగాకు పంటను అసరాగా చేసుకొని దేశంలో 60 లక్షల మంది రైతులు, సుమారు రెండు కోట్ల మంది కూలీలు, 85 లక్షల మంది బీడీ, ఇతర కార్మికులు, 75 లక్షల మంది వివిధ రకాల వ్యాపారాలు చేసేవారు, మొత్తం నాలుగున్నర కోట్ల మంది అనేక రకాల పనులు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. తద్వారా సుమారుగా లక్ష కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అమ్మకం పన్నుల రూపంలో చేరుతుందని అన్నారు. ప్రభుత్వాలకు ఇంత ఆదాయం రావడానికి కారకులైన పొగాకు ముఠా కూలీలకు ఎటువంటి రక్షణ లేకపోయిందని అన్నారు. పనిచేసే క్రమంలోనూ, ఆకు కొట్టుకొని ట్రాక్టర్ మీద వచ్చేటువంటి క్రమంలోనూ ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరం కూలీలు మరణిస్తున్నారని తెలిపారు. యాక్సిడెంట్లో కాళ్లు, చేతులు విరిగి దెబ్బతిన్న కుటుంబాల జీవితం అస్తవ్యస్తంగా మారుతున్నదని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో రైతు దయాదాక్షణ్యం తప్ప ప్రభుత్వం నుంచి ఎటువంటి రక్షణ లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీరి శ్రమను దృష్టిలో ఉంచుకొని ఒక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రదర్శనగా తాసిల్దార్ ఆఫీస్‌కు వెళ్లి ధర్నా చేసి, అధికారులకు అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు బంకా సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈదర సుబ్బారావు, కూకట్ల రాములు, అద్దంకి భగత్ సింగ్, కోతి అంజయ్య, ధారా సుబ్బారావు, దాసరి సింగారావు, పూరిమిట్ల బ్రహ్మయ్య, నూతలపాటి శ్రీను, పి. సింగయ్య, యస్. నరసింహారావు, యస్.బాలకోటయ్య, కె.మహేష్, యేసురత్నం వివిధ గ్రామాలకు చెందిన ముఠా కూలీలు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావుపూలే బాటే దేశ బాట

పామూరు, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే బాటే దేశ బాట అని సమాజ సమానత్వానికి పూలే చూపిన దారే అసలైన మార్గం అని సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా యన్డిఏ కూటమి నాయకులు, టిడిపి మహిళా నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షేక్ గౌస్ బాషా, డోలా శేషాద్రి, కొండిశెట్టి రమణయ్య, కావిటి సుబ్బయ్య, నొస్సం నాగేంద్ర చారి, మద్దిశెట్టి రమాదేవి, నూర్జహాన్, కొండలరావు, నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, దొరసానా చారి, కోడిగుంపల నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త హెూటల్‌లో టీ తాగిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మేజర్‌న్యూస్:చీరాల పట్టణంలోని గడియా రస్తంభం సెంటర్‌లో గల టీడీపీ కార్యకర్త ఉబ్బరపు సుబ్బారావు కు చెందిన వెంకటేశ్వర భవన్ హెూటల్‌కు శుక్రవారం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య వేళ్ళారు.పట్టణంలో పలు కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య కాసేపు టిడిపి కార్యకర్త హెూటల్ కు వెళ్ళి టీ త్రాగి అందరిని ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యే కొండయ్య తన హెూటల్ కి రావడంతో హెూటల్ యజమాని టీడీపీ కార్యకర్త సుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు గుంటూరు మధవరావు,,నర్రా బ్రహ్మయ్య పీక్కి నారాయణ తదితరులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# క్విస్ ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ కేసీ వికసిత్ భారత్ ట్రస్ట్ ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

## యర్రజర్ల గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 1, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ (ఎన్ ఎస్ కేసీ) ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా యర్రజర్ల గ్రామంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాంట్లో భాగంగా శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు దాదాపు 150 మంది గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి క్విస్ విద్యా సంస్థల అధినేత, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం బ్రహ్మకుమారీస్ ట్రస్ట్, ఎన్ ఎస్ కేసీ ట్రస్ట్ సంయుక్తంగా పేదవారికి దుప్పట్లు అందించారు. అనంతరం యర్రజర్ల గ్రామంలోని స్కూల్ విద్యార్థులతో కల్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. స్కూల్ వెళ్లి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందించి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, మేకిన్ ఇండియా, వికసిత భారత్ తది తర అంశాలపై మాట్లాడారు. అనంతరం గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రకాశం జిల్లా సమన్వయకర్త డాక్టర్ వాసుబాబు, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, పీవోలు శిరీష, వేణుగోపాల్, యర్రజర్ల గ్రామ ఎంపీడీవో శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొణిజేడు ఎస్సీల భూముల్లో అక్రమ సర్వేను నిలుపుదల చేయాలి

### డిఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేసిన దళిత నేత నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలో నల్లవాగు ఎస్సీ భూముల్లో చేపట్టిన సర్వే పనులు నిలుపుదల చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసును డిమాండ్ చేశారు. శుక్రవారం నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసును ఆయన చాంబర్లో కలిసి మాట్లాడారు. స్పందించిన డిఆర్ఓ చిన ఓబులేసు తహసిల్దార్ ఆంజనేయులుతో మాట్లాడి న్యాయం చేస్తామని, సర్వే వల్ల అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డిఆర్ఓ చిన ఓబులేసును కలిసిన వారిలో కొణిజేడు ఎస్సీ రైతులు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి ఉన్నారు.

## మండల స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ సెలక్షన్స్ ప్రారంభం



పంగులూరు, మేజర్ న్యూస్: క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని మండల విద్యాశాఖాధికారులు కే నాగభూషణం, జి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని కొండ మంజులూరు ఎస్ ఆర్ జె ఆర్ వై జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ క్రికెట్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌ను ఎంఈఓలు నాగభూషణం, వీరాంజనేయులు ప్రారంభించారు. ఎంఈఓ వీరాంజనేయులు క్రికెట్ బ్యాటింగ్ చేసి ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. కేవలం విద్యలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, దానిద్వారా విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచడం కోసం ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తుందని ఎంఈఓ వీరాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఐ అనిత, జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ప్రతిమ, మండల ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ ఏ హనుమయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి అవకాశం కల్పించండి

### జిల్లా పరిశీలకులకు బిఆర్ గౌస్ దరఖాస్తు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్ష పదవికి తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ బీఆర్ గౌస్ జిల్లా పరిశీలకులకు తన ధరఖాస్తును అందజేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సమగ్రంగా నిర్మాణంపై శుక్రవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అధ్యక్షతన జరిగిన ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి, ప్రకాశం జిల్లా సంస్థాగత ఎన్నికల పరిశీలకులు నదీమ్ జావేద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా తన అభ్యర్థనను పరిశీలించాలని బీఆర్ గౌస్ కోరారు.

## పార్టీ నిబద్ధ యువతకే నాయకత్వం

### ఏఐసిసి జిల్లా పరిశీలకులు నవీన్ జావిద్ స్పష్టీకరణ



కొండేపి, మేజర్‌న్యూస్ : ఏఐసిసి ఆదేశాల మేరకు సంస్థ గత నిర్మాణంలో భాగంగా సంఘటన్ శ్రీజాన్ అభియాన్ కార్యక్రమం కొండేపిలో ఘనంగా జరిగింది. కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఏఐసిసి జిల్లా పరిశీలకులు నవీన్ జావిద్ కొండేపికి ఇచ్చేశారు. పిసిసి జిల్లా పరిశీలన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి మేకల సతీష్, పిసిసి డాక్టర్ సెల్ చైర్మన్ జాన్ బాబు, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా అతిథులుగా విచ్చేసి మొట్టమొదటిగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పంచాయతీరాజ్ అతిథిగృహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా నవీన్ జావిద్ మాట్లాడుతూ యువతకు పార్టీకి నిబద్ధత కలిగి యువనాయకత్వాన్ని రాహుల్ గాంధీ ప్రోత్సహిస్తున్నాడని సంఘటన్ సృజన అభియాన్ ముఖ్య ఉద్దేశం ఇదేనని రాజ్యాంగాన్ని కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీ అని బిజెపికి తొత్తులుగా బాబు జగన్ పవన్ వ్యవహరిస్తున్నారని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## 27 ఏళ్లనాటి ఎంఆర్‌పిఎస్ కేసు కొట్టివేత



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఎంఆర్పీఎస్ నాయకులపై 27 ఏళ్ల క్రితం నమోదైన కేసును కొట్టివేస్తూ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జీ హేమలత శుక్రవారం తీర్పు వెలవరించారు. 1998లో ఎంఆర్పీఎస్ ఉద్యమం తీవ్రంగా ఉన్న కాలంలో టంగుటూరు ఎంఆర్వో కార్యాలయం తగలబడింది. ఈ సమయంలో నింధితులుగా 25 మంది ఎంఆర్పీఎస్ నాయకులను చేర్చారు. సుధీర్ఘ వాదనల అనంతరం 2017లో పలువురు ఎంఆర్పీఎస్ నేతలపై కేసును కొట్టివేశారు. అదేసమయంలో వాయిదాలకు సక్రమంగా హాజరుకాని పలువురిపై కేసు కొనసాగింది. వీరిలో కొమ్మూరి కనకారావు, పేరిపోగు వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్, మంద కృష్ణ మాదిగలపై కేసు నేటి వరకు కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం వీరి వాదనలు విన్న తర్వాత ఈ కేసు నుంచి మంద కృష్ణ మాదిగ మినహా మిగిలిన వారిపై నమోదైన అభియోగాలను న్యాయస్థానం కొట్టివేసింది. సకాలంలో వాయిదాలకు హాజరు కాని మందకృష్ణ మాదిగపై మాత్రం కేసు కొనసాగుతోంది. ఈ సందర్భంగా కనకారావు, పలువురు ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ తమపై నాడు పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారన్నారు. ఈ విషయం నేటి కోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యిందన్నారు. అదే విధంగా తొలి నుంచి తమ ఉద్యమానికి న్యాయవాది పిట్టల లక్ష్మయ్య అండగా నిలిచారని తమ నుంచి ఎలాంటి ఫీజు తీసుకోకుండానే కేసును వాదించారని నాయకులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా నాయకత్వ బాధ్యతకు అవకాశం కల్పించండి

### జిల్లా పరిశీలకులకు శ్రీపతి సతీష్ అభ్యర్ధన

ఒంగోలు, మేజర్‌న్యూస్: తన కుటుంబం 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తుందని నాకు జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే పార్టీని నడిపిస్తానని కొండేపి కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీపతి సతీష్ పేర్కొన్నారు. తన అభ్యర్థనను జావిద్‌కి అందజేయడం జరిగింది. పీసీసీ పరిశీలకులు రాణి మేకల సతీష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతకు ప్రాధాన్యత ఇవ్వడమే రాహుల్ గాంధీ ఉద్దేశం అని తెలియజేశారు. పిసిసి పరిశీలకులు జాన్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని బిజెపి నాయకులు తూట్లు పొడుస్తున్నారని రాబోవు రోజుల్లో బిజెపి భూస్థాపితం అవుతుందని తెలియజేశారు.



## వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి 17వవార్డులో స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి నివాసంలో 17వార్డుకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పత్రాన్ని వైసిపి నాయకులు అందజేశారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోలమారి చెన్నారెడ్డి, జి. శ్రీను, కళ్ళం సుబ్బారెడ్డి,ముల్లా జాకీర్, షేక్ మస్తాన్ వలి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు జాబ్‌మేళాతో ఉపాధి






రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ముందు ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏ బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో రేపల్లె నందు మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన ఆక్సిస్ బ్యాంక్, గ్రైంట్ క్లౌడ్ టెక్నాలజి, టెక్టెన్స్ ఇన్నోవేషన్, వెబ్ ల్యాబ్ టెక్నాలజీస్, హెటిరో లాబ్స్, బి ఎస్ జి ఎంటర్ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్, ముత్తూట్ ఫైనాన్స్,,హీరో మోటర్స్,ఆర్ బి ఎల్ బ్యాంక్, మొదలైన 17 కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ గతంలో ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవిష్యతకు ఒక భరోసా కల్పించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ జాబ్ మేళకు,, వచ్చిన నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు అలాగే నియోజక వర్గంలో నిరుద్యోగం లేకుండా చేసేవిదంగా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పిచాలని తెలియచేశారు. డివిజనల్ రెవిన్యూ అధికారిని రామలక్ష్మీ మాట్లాడుతూ జాబ్ మేళాలు నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని వారి చదువులకు తగ్గట్టు కంపెనీలను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు పొంది కుటుంబాలను ఆర్థికంగా స్థిరపరుచుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ బాపట్ల జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి మాధవి మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జరిగేటటువంటి శిక్షణ కార్యక్రమాలకి హాజరై తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు.ఈ కంపెనీలకు 334 మంది హాజరుకాగా వారిలో 97 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని 142మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినదని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని మాదవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవి చంద్ర కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగా, బిజెపి పార్టీ రేపల్లె టౌన్ ప్రెసిడెంట్ గుప్తా, ప్రశాంత్ నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి, కోఆర్డినేటర్ రవికుమార్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ , ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది , కళాశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జాబ్‌మేళాలో 104 మందికి ఉద్యోగ అవకాశాలు

పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పామూరులోని ఈటివిన్ అండ్ ఎల్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువతి యువకులు విశేషంగా స్పందించారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి 201 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 104 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షణీయంగా నిలిచింది. జాబ్ మేళాకు 13 కంపెనీల ప్రతినిధులు ప్రత్యక్షంగా హాజరై వివిధ విభాగాల్లో నియామకాలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ ఏలూరి నరేంద్ర, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి.రవితేజ యాదవ్, ప్రిన్సిపల్ మీసాల వెంకటేశ్వర్లు, యంగ్ ప్రొఫెషనల్ రమేష్, ఏపీఎస్‌ఎస్ డిసి సిబ్బంది బెనర్జీ బాబు, నదన్, జాబ్ మేళాలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జి. రవితేజ యాదవ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో యువతకు మరింత ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏపీ ఎస్‌ఎస్ డిసి తరఫున నిరంతరంగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత మెరుగైన భవిష్యత్తు కోసం ఈ అవకాశాలను వృద్ధిగా వినియోగించుకోవాలి' అని తెలిపారు.

## జూదాలతో జీవితం నాశనం చేసుకోవద్దు: డిఎస్పీ



ముండ్లమూరు, మేజర్ న్యూస్: జూదాలకు అలవాటు పడి తమ జీవితాలతో పాటు తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ కోరారు. ఈ సందర్భంగా ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శంకరాపురం నూజిల్లపల్లి మధ్యలో గల పొలాలలో కోతముక్క స్థావరంపై దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ముండ్లమూరు పోలీసులకు వచ్చిన సమాచారంతో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు.



కోతముక్క ఆడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 318086 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు అదేవిధంగా 52 పేక ముక్కలను 19 సెల్ ఫోన్ లు, 21 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని డిఎస్పి అభినందించారు. చక్కటి పర్యవేక్షణ తాళ్లూరు మండలమురు ముండ్లమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్పి లక్ష్మీనారాయణ ఎస్పీ అభినందించారు.

## విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లోగో ఆవిష్కరణ




బాపట్ల, మేజర్‌న్యూస్:ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ బాపట్ల బ్రాంచ్ , ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం "అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025" పురస్కరించుకొని "సహకార సదస్సు" బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆటోరియం నందు అసోసియేటెడీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ అధ్యక్షతన జరిగినది.సహకార రంగం మెరుగైన సమాజాన్ని నిర్మించగలదని, ఒక్కరి కోసం అందరూబి అందరి కోసం ప్రతి ఒక్కరూ పరస్పరం సహకారం అందించుకుంటూ ముందుకు వెళ్లాలని డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అన్నారు. ఈ సందర్భంగా సహకార సదస్సు2025 లోగోను డాక్టర్ ఎం. బిగ్, ది కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆచార్య నన్నపనేని అంజయ్య ఆవిష్కరించినారు. ముఖ్యఅతిథిగా ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ఆచార్య నన్నపనేని అంజయ్య పాల్గొని సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న ఆర్థిక అంతరాల తగ్గింపునకు సహకార వ్యవస్థ బలోపేతమే పరిష్కారం మార్గమని అన్నారు ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంస్థలు గా ప్రకటించిన నేపథ్యంలో సహకార రంగం ప్రాధాన్యతను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసే క్రమంలో ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్‌బి ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా ఈ సహకార సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ ది విశాఖపట్నంకోపరేటివ్ జోనల్ మేనేజర్ ఎం .ఎర్ర రెడ్డి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి ,లక్ష్యసాధన సమీకృత వృద్ధి ద్వారానే సాధ్యమవుతుందని దానిని సహకార వ్యవస్థ ముఖద్వారంగా నిలుస్తుందని ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల సహకార సంస్థల్లో 100 కోట్ల మంది సభ్యులు గా తమ జీవన ప్రమాణాలను మెరుగుదలకు బాట లు వేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కోపరేటివ్ సొసైటీ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి కోరారు. మండల కేంద్రమైన పెద్ద దోర్నాల ఏపీ టూరిజం అతిథి గృహంలో శుక్రవారం 7 బూతు కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలమున్న గ్రామాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలను నాయకులు చైతన్యపరిచేందుకు తనను పంపారని, నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో టిడిపి బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎస్కే మాబు, తెలుగుదేశం పార్టీమాజీ మండల అధ్యక్షులు ఏరువ మల్లికార్జున్రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పప్పుతి సుబ్బారావు, రామ్‌శెట్టి కృష్ణ, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, కటికల దానం, నల్లగుంట్ల మాజీ సర్పంచ్ రామకృష్ణ, భూమిని మంతన్న, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గా దర్శించుకున్న మూడికొండయ్యయాదవ్



సిఎస్ పురం, మేజర్ న్యూస్: రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నగరంలో ప్రసిద్ధిగాంచిన అజ్మీర్ దర్గాను మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయ చెరువు గ్రామానికి చెందిన ప్రముఖులు మూడికొండయ్య యాదవ్ దర్శించుకున్నారు. ఈసందర్భంగా దర్గానందు ప్రత్యేక ప్రార్థనలు చేసి వస్త్రాలు నైవేద్యం సమర్పించారు. అజ్మీర్ దర్గా నిర్వాహకులు మూడికొండయ్య యాదవ్‌ను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మూడి కొండయ్య యాదవ్ వెంట కుటుంబసభ్యులు ఉన్నారు.

## మల్లెబోయిన కిషోర్ యాదవ్ మృతి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య కుమారుడు మల్లెబోయిన కిషోర్ యాదవ్ ఇంటిలోనే గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పెద్ద వయసుకూడా కాకముందే చిన్న వయసులోనే కన్నుమూయడం నాయకులు, అభిమానులు, కార్యకర్తలను భావోద్వేగానికి గురిచేసింది.విషయం తెలుసుకున్న వెంటనే పామూరు నుండి టిడిపి నేతలు హైదరాబాద్‌లోని మల్లెబోయిన కుటుంబ నివాసంలో పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించారు.మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, మహిళా టిడిపి నాయకురాలు ఆవుల రమణమ్మ, టిడిపి బీసీ సెల్ నాయకుడు మండ్ల మల్లికార్జున తదితరులు పాల్గొని పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## బాలిబోయిన వివాహ వేడుకలో దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన చెనికల వెంకటేశ్వరరావు, లక్ష్మీ దంపతుల కుమార్తె శ్రావణి, ఎన్టీఆర్ జిల్లా సీతారాంపురం గ్రామానికి చెందిన బాలిబోయిన మాలకొండ రాయుడు, తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్‌ల వివాహ వేడుకలు విజయవాడలోని ఆలపాటి రామారావు, అనుమోలు లక్ష్మారావు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో దారపనేని చంద్రశేఖర్ వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు పెద్ద దానమయ్య, చిన్నదానమయ్య, మానం రంజిత్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల మాలకొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నరసింహారావు, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, నాగం నాగేశ్వరరావు చెనికల మాల కొండయ్య (కరణం) మానం వెంగయ్య, బ్రదర్స్ గద్దగూటి వేమయ్య అండ్ బ్రదర్స్ , చెనికల నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్, డబ్బు కొట్టు కృష్ణ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, గుమ్మల్ల బ్రదర్స్ బాలిబోయిన కుటుంబ సభ్యులు, చెనికల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును అందించాలి

**సోలార్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు, బకాయిలపై దృష్టి సారించాలి**

**విద్యుత్ సిబ్బంది సమావేశంలో ఎస్ఈ వెంకటేశ్వర్లు**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని అదే విధంగా వినియోగదారులకు అందుబాటులో ఉండే సమస్యల పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు అన్నారు. ముండ్లమూరి సబ్‌స్టేషన్ నందు శుక్రవారం సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సోలార్ పై ప్రజలకు అవగాహన కల్పించి ఆ దిశగా సోలార్ ఏర్పాటు చేసుకునే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు వినియోగ దారులతో మంచిగా ఉండాలన్నారు. సిబ్బంది ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బకాయలపై దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సీ వెంకటేశులు మాట్లాడుతూ జిల్లాలో 390 కోట్లు బకాయిలు ఉన్నాయని వెంటనే వసూలు చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 7 విద్యుత్ సబ్ స్టేషన్ మందూరు కాగా రెండు సబ్ స్టేషన్‌లో నిర్మాణాల పూర్తయ్యాయని ఐదు సబ్ స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 31 ఎఈలు కొరత ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఉద్యోగాలు విద్యుత్ శాఖలోని ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఈ పాలగిరి శ్రీనివాసులు, ఏడీఈ రవికుమార్, ఏఈ అంకమ్మరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయం నియోజకవర్గం మారుతుంటే ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం



పొదిలి, మేజర్ న్యూస్ : దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రసిద్ధ శ్రీ పొదిలికొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నియోజకవర్గం మారుతుంటే స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఏమి చేస్తున్నారని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మంజునాథ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్కాపురంను జిల్లా చేశారని సంబరాలు చేసుకోవడం కాదని, పక్క నియోజకవర్గంలో వారు ప్రసిద్ధ దేవాలయమును తీసుకుపోతుంటే స్థానిక శాసనసభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పొదిలి ప్రాంతవాసుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా అధికారం చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మర్రిపూడి దేవాలయాల సమూహంలో మారుస్తున్నట్లు మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటన చేస్తే ఎమ్మెల్యే కందుల ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు తమ నిర్ణయం మార్చుకొని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పొదిలి పరిధిలో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షులు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొనకల మెట్ల నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలి

### 200 విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థినులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఏ.వెంకటేశులు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కోసం కార్పొరేట్ సోషల్ రిస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద 200 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ ను ఎంఈఓ కోటిరెడ్డి, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఏ. వెంకటేశులు చేతులమీదుగా విద్యార్థినులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఎస్‌బీఐ సిబ్బంది జి.సూర్య తేజ, షేక్.జిలానీ, బి.వీరబ్రహ్మం, ఎస్.సురేంద్ర రెడ్డి, సాయి చరణ్, రామాంజనేయులు, తిరుమలయ్య, కె.గోవిందరావు, వసంత కుమార్, వి.నారాయణ, రవికుమార్, కొండలు, రాజు, శ్రీనివాసులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సులపై ప్రత్యేక తనిఖీలు : ఎంవిఐ



దర్శి, మేజర్‌న్యూస్: పాఠశాల బస్సులను దర్శి ఎంవిఐ కిరణ్ కుమార్ తనిఖీ నిర్వహించారు. తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా యం.వి.ఐ మాట్లాడుతూ డ్రైవర్ హెవీ లైసెన్స్ కలిగి ఉండి ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికేటు, ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. సీటింగ్ కెపాసిటీ మించి పిల్లల్ని ఎక్కించరాదు అన్నారు. బస్సుకి డ్రైవర్ తోపాటు క్లీనర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

## వెంకటాపురం పాఠశాలకు వాటర్ ట్యాంక్‌ను అందించిన వాసవి వనిత క్లబ్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి వనితా క్లబ్ సభ్యులు వాటర్ ట్యాంకును అందజేశారు. 207ఏ రీజియన్ 4 వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు జరిగినటువంటి డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా తూర్పు వెంకటాపురం నందు కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల హెడ్మాస్టర్ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులకు దర్శనాపురి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ దేసు సంధ్యారాణి, కార్యదర్శి కొల్లూరి సుశీల, కోశాధికారి తెల్లాకుల సత్యలక్ష్మి ఆధ్వర్యంలో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను ఆర్ఎస్ కొల్లా సుజాత, వాసవియన్ కొల్లా పద్మ సమక్షంలో అందచేశారు.

## స్కూల్ గేమ్స్ క్రీడలలో గెలిచిన విద్యార్థులకు హెచ్ఎం అభినందన



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల27న ఈతముక్కలలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ అండర్ 14 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి.మానవిక, బి.మిషిత విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు హెచ్ఎం తులసి ప్రభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన మానవిక, మిషితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి నామ అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికలబడిన విద్యార్థినులను అభినందించారు.

## పామూరులో శానిటేషన్‌పై తనిఖీలు

### ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి: ఎంపీడీవో



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చింతలపాలెం పంచాయతీ పరిధిలోని మొట్రాలపాడు, వగ్గంపల్లి పంచాయతీ ప్రాంతాల్లో శుక్రవారం ఎంపీడీవో బ్రహ్మయ్య, ఉప ఎంపీడీవో సుందరావు గ్రామ ప్రజా సేవకులతో కలిసి శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. పరిశీలన సందర్భంగా గ్రామాల్లో శుభ్రత పనుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించరాదని తెలిపారు. పొడి చెత్త, తడి చెత్తను వేరు చేసి ఇవ్వడం తప్పనిసరి చేయాలని సభ్యులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పరిశుభ్ర గ్రామం, ఆరోగ్యవంతమైన గ్రామం అనే లక్ష్యంతో ప్రతి ఇంటికి సందేశం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వగ్గంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. అధికారులు సమయపాలనలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఇంటి పన్నులు వసూలు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో శుభ్రత, ప్రజా సేవ, పన్నుల వసూళ్ల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, గ్రామాలు ఆదర్శంగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## పెద అలవలపాడులో రైతన్న మీకోసం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ సిబ్బంది ఇంటింటి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన నిధులను అందజేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతు రాజుగా మారేందుకు అవలంబించాల్సిన ఐదు సూత్రాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాదికారి సుబారావు, పెద అలవలపాడు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ



కొమరోలు, మేజర్‌న్యూస్: సామాజిక ఆర్థిక సాధికారత కోసమే స్వామిత్వ నిర్వహించి ప్రజలకు మేలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్.సత్యం చింతలపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన స్వామిత్వ గ్రామసభలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి సారె రమణమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమం. ఈ పథకంలో సర్వే స్వామిత్వ అంటే గ్రామ ప్రాంతాలలో గ్రామాల సర్వే, ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీతో మ్యాపింగ్ ఇది గ్రామీణ భారతదేశానికి సమగ్ర నివాస ఆస్తి యాజమాన్య పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాలలో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ చేయడం లేదా స్వామిత్వ భారతదేశంలోని పౌరులకు వారి ఆస్తిని రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా వారికి ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడం. ఇది గ్రామీణ భారతదేశానికి ఇంటిగ్రేటెడ్ ప్రాపర్టీ ధ్రువీకరణ పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలో స్వామిత్వ ద్వారా నిర్వహించిన సర్వేను స్థానిక డిప్యూటీ ఎంపీడీవో స్వామిత్వ కోఆర్డినేట్ అధికారి జెసిహెచ్ చెన్నారావు ఆస్తుల యజమానుల వివరాలను సభలో వివరించగా, అనంతరం సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన తీర్మానం చేసి, యజమానుల అంగీకారం తీసుకొని, ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాకపోవటంతో స్వామిత్వ సర్వేను ధ్రువీకరించి 505 మందికి వారికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పుల్లారెడ్డిపల్లె సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు, కూటమి నాయకులు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు మనోహర్ రెడ్డి, జయలక్ష్మి, విఆర్ఓ, సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.